# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

హైదరాబాద్
21-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 61

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అరెస్ట్!

**పోలీసులకు ఫిర్యాదు చేసిన మంత్రి భరత్**

**ఏ క్షణంలోనైనా అరెస్టు చేసే అవకాశం**



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** వైయస్సార్ కాంగ్రెస్ యువనేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పై కేసు నమోదయింది. ఆయన అరెస్టు ఉంటుందన్న ప్రచారం పొలిటికల్ వర్గాల్లో ఉంది. గత కొద్దిరోజులుగా కర్నూలు రాజకీయాల్లో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సంచలన ఆరోపణలు చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రధానంగా ఆయన మంత్రి టీజీ భరత్ ను టార్గెట్ చేస్తూ విమర్శలు చేశారు. ఈ క్రమంలో మంత్రి లోకేష్ తో

2లో

# దక్షిణ తెలంగాణపై గురి!





**బలపడేందుకు బిజెపి, బిఆర్ఎస్ గట్టి ప్రయత్నం**

**అత్యంత శక్తివంతంగా కాంగ్రెస్**

**అవసరం అయితే ఆ రెండు పార్టీల మధ్య అనధికారిక పొత్తు**

**తెలంగాణలో బలపడాలని భారతీయ జనతా పార్టీతో పాటు భారతీయ రాష్ట్ర సమితి చేయని ప్రయత్నం అంటూ లేదు. అయితే ఆ రెండు పార్టీలు ఇప్పుడు 2028లో సత్తా చాటేందుకు సిద్ధపడుతున్నాయి. కానీ దక్షిణ తెలంగాణలో బలపడితే కానీ అధికారంలోకి వచ్చే ఛాన్స్ కనిపించడం లేదు. ఎందుకంటే ఉమ్మడి మహబూబ్నగర్, నల్గొండ, వరంగల్ జిల్లాలతో కూడిన ఈ ప్రాంతం ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలో ఉంది.**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** అసెంబ్లీ ఎన్నికల తో పాటు సార్వత్రిక ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం ఈ ప్రాంతం హస్తం పార్టీకి తిరుగులేని శక్తిగా మారింది. కాంగ్రెస్ కంచుకోట గా మారిన ఈ ప్రాంతంపై ఇప్పుడు బిజెపితో పాటు బిఆర్ఎస్ దృష్టి పెట్టడం విశేషం.

**హిందుత్వవాదంతో..**

తెలంగాణలో స్పష్టమైన విభజన రేఖ కనిపిస్తోంది. ఉత్తర తెలంగాణలో భారతీయ జనతా పార్టీ చాప కింద నీరులా తన ఉనికిని చాటుకుంటూ.. దూసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. కానీ దక్షిణ తెలంగాణకు వచ్చేసరికి బిజెపి అనుకున్న స్థాయిలో ప్రభావం చూపలేకపోతోంది. అందుకే ఇక్కడ వ్యూహాత్మక ఎత్తుగడ వేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో సైతం పట్టు సాధించేందుకు హిందుత్వ కార్డును తెరపైకి తెచ్చింది. స్థానిక ఉత్సవాలతో పాటు ఆలయాల చుట్టూ కార్యక్రమాలను రూపొందిస్తోంది.

- మిగతా 10వ పేజీలో





## కేంద్రమంత్రిగా ఛాన్స్ ఎవరికి?!

**క్యాబినెట్ నుంచి బండి సంజయ్ ఔట్**

**తెరపైకి ధర్మపురి అరవింద్, ఈటెల రాజేందర్**

**ఇద్దరి మధ్య పోటాపోటీ**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** కేంద్ర మంత్రివర్గం నుంచి బండి సంజయ్ ను తొలగించనున్నారా? ఇటీవల జరిగిన పరిణామాలతో డ్యామేజ్ జరిగిందని కేంద్ర పెద్దలు భావిస్తున్నారా?

## డ్రగ్స్ బాధితులకు డీ అడిక్షన్ సెంటర్లు

**సైబర్ క్రైమ్ నియంత్రణపై సమగ్ర నివేదిక**

**ఫోరెన్సిక్, డేటా సెంటర్లను పెంచాలి**

**ప్రభుత్వాదాయంపై గండికొట్టే వారిపై విజిలెన్స్**

**పోలీస్ ఉన్నతాధికారులతో భేటీలో సిఎం రేవంత్**



హైదరాబాద్,మే20(ఆర్ఎన్ఎ):డ్రగ్స్ బాధితుల కోసం ప్రత్యేక డి అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ఎంసీఆర్ హెచ్ ఆర్డి బోధి పెవిలియన్ లో పోలీస్ సీనియర్ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర భద్రతా సలహాదారు శివధర్ రెడ్డి,డీజీపీ సీవీ ఆనంద్, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి ,అదనపు డీజీ లు,పోలీస్ కమిషనర్ లు,ఐజీ లు. సమావేశంలో పాల్గొన్నారు.

- మిగతా 2వ పేజీలో

## నేటినుంచి సరస్వతీ అంత్యపుష్కరాలు

**భక్తి శ్రద్దలతో జరుపుకోవాలన్న సిఎం రేవంత్**

**తొలి పుష్కర స్నానం చేయనున్న విజయేంద్ర సరస్వతి**

**హాజరు కానున్న గవర్నర్ శివప్రతాప్ శుక్లా**

**విస్తృతంగా ఏర్పాటు చేసిన అధికార యంత్రాంగం**

హైదరాబాద్,మే 20(ఆర్ఎన్ఎ): సరస్వతీ అంత్య పుష్కరాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మే 21వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు

10లో

## వైసీపీలో రెడ్డి నేతల నిశ్శబ్దం!

**అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ, ఆర్థిక ప్రయోజనం వారిదే**

**ఇప్పుడు కాపు నేతలను ముందు పెట్టి జగన్ రాజకీయం**

**వైసీపీలో రెడ్డి సామాజిక వర్గం నేతలు సైలెంట్ అయ్యారు. అదే సమయంలో కాపు నేతలు క్రియాశీలకంగా మారారు. అయితే వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఎక్కువగా లబ్ధి పొందింది రెడ్డి సామాజిక వర్గం నేతలే. కానీ ఇప్పుడు వారు ఎవరు నోరు తెరవడం లేదు. కనీసం మీడియా ముందుకు వచ్చి మాట్లాడడం లేదు. కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం లేదు.**

2లో



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** అదే సమయంలో వైసీపీ కాపు నేతలు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. వారిపై కేసులు నమోదవుతున్నాయి. జైళ్లకు వెళుతున్నారు. పొలిటికల్ వర్గాల్లో దీనిపైనే చర్చ నడుస్తోంది.

**విపరీతమైన హవా.. :** వైసిపి అధికారంలో ఉన్నప్పుడు రెడ్డి సామాజిక వర్గం నేతలదే పెత్తనం. మిగతా సీనియర్లు సైతం సైలెంట్ గా ఉండాల్సి వచ్చింది.

## అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలకు షాక్!

**మంత్రి పదవులు ఇచ్చేందుకు విజయ్ విముఖత**

అభ్యంతరం తెలుపుతున్న కాంగ్రెస్ తో పాటు మిత్రపక్షాలు

2లో

## తెలంగాణలో కొత్త పార్టీ!

**ఏర్పాటు దిశగా బండి సంజయ్**

**ఎట్టకేలకు ఫుల్ క్లారిటీ ఇచ్చిన కేంద్రమంత్రి**

## ఏపీలో రాజ్యసభ ఎన్నికల సందడి!

**నాలుగు స్థానాల భర్తీకి నేడే నోటిఫికేషన్**

**మూడు పార్టీల్లో ఆశావహులు అధికం**




10లో

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: ఏపీలో రాజ్యసభ ఎన్నికల సందడి మొదలైంది. ఏపీ నుంచి నలుగురు పదవీ విరమణ చేస్తుండగా.. వారి స్థానంలో కొత్త వారి ఎన్నికల కోసం ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ జారీ చేయనుంది. ఏపీ నుంచి ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ నత్వాని పదవీ విరమణ చేస్తున్నారు. ఈ ముగ్గురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు.




## విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు

### సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం

### నిర్మలా సీతారామన్‌ను కోరిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి

న్యూఢిల్లీ: విద్యారంగంలో భారీ పెట్టుబడులు, మూలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సాయం అందించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న భట్టి బుధవారం నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం, విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వాలని కేంద్రమంత్రిని భట్టి విక్రమార్క కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి ఇప్పటికే రూ.4,208 కోట్లు మంజూరైన విషయాన్ని ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు అవసరమన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ.. 2014-2023 మధ్య ప్రత్యేక ప్రయోజన సంస్థల (ఎస్‌పీవీ) ద్వారా తీసుకున్న అప్పుల భారం, వాటి చెల్లింపుల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందంటూ కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో పెట్టుబడులు కొనసాగిస్తోందని నిర్మలా సీతారామన్ దృష్టికి భట్టి విక్రమార్క తీసుకెళ్లారు. 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి మొత్తం రూ.30,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళిక రూపొందించిందని, దీనిలో రూ.21,000 కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల క్యాంపస్‌ల నిర్మాణం, మరో రూ.9,000 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలు, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు.

## డ్రగ్స్ బాధితులకు డీ అడిక్షన్ సెంటర్లు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా సిం మాట్లాడుతూ...డిపోర్టుమెంట్ లో ఎస్ ఐ నుంచి నాన్ క్యాడర్ ఐపీఎస్ వరకు ప్రమోషన్ తరవాత 2 ఏళ్ల పాటు ఇతర విభాగాల్లో పని చేయాలన్నారు. దీనిపైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,డీజీపీ అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలన్నారు. సైబర్ క్రైమ్ నియంత్రణ పైన అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని అన్నారు. ఫోరెన్సిక్ సెంటర్స్,డేటా సెంటర్లని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలీస్ ట్రైనింగ్ లోనే సైబర్ క్రైమ్ విభాగం లో పని చేయడం కోసం సెలక్షన్ జరగాలని సూచించారు. అన్ని విభాగాలు,ఉన్నతాధికారుల మధ్య సమన్వయం బాగా పెరగాలన్నారు. స్కిల్స్ యూనివర్సిటీ లో సైబర్ క్రైమ్ పైన పోలీస్ విభాగం కోసం ప్రత్యేక కోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. విజిలెన్స్ విభాగంలో సాంకేతికతను పెంచాలి.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వారి పైన విజిలెన్స్ దృష్టి పెట్టాలి.. డ ే ట ా అనాలిస్ ఆధారంగా ఆర్గనైజ్ క్రైమ్ పైన విజిలెన్స్ విభాగం దృష్టి సారించాలి.. జిలెన్స్‌కు మరిన్ని అధికారాలు ఇచ్చే అంశం పైన అధ్యయనం చేయాలని అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత కాకుండా అగ్ని ప్రమాదాలు జరగకుండా ౖ÷ర్ డిపా÷-టం÷-మెంట్ చర్యలు తీసుకోవాలి.. మునిసిపల్ డిపార్టుమెంట్ ,హైడ్రాతో సమన్వయం చేసుకొని ౖ÷ర్ డిపోర్టుమెంట్ పైన జూన్ 15 లోగా సమగ్ర నివేదిక సిద్ధం చేయాలన్నారు. నాల ల మెయింటెన్స్ లో మెట్రో వాటర్ వర్క్స్ విభాగం తో సమన్వయం చేసుకోవాలి. మ్యాన్ హోల్స్ నిర్వహణ పైన పోలీస్, ట్రాఫిక్ పోలీస్,హైడ్రా,మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలతో సమన్వయం చేసుకోవాలి నగరంలో అడ్డగోలుగా ఫెక్సీ లు కడుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు.పోలీస్ కమిషనర్ లు,జిహెచ్ ఎం సీ అధికారులు ఫెక్సీ లపైన కఠినంగా ఉండాలి.. నైట్ పెట్రోలింగ్ ను పెంచాలని అన్నారు.

## వైసీపీలో రెడ్డి నేతల నిశ్శబ్దం!

(మొదటి పేజీ తరువాయి)

సకల శాఖ మంత్రిగా సజ్జల రామకృష్ణారెడ్డి వ్యవహరించారు. వై వి సుబ్బారెడ్డికి అయితే టీటీడీ అధ్యక్షుడిగా తొలి నాలుగు సంవత్సరాలు అవకాశం దొరికింది. ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ గా, రాజ్యసభ సభ్యుడిగా ఇలా అనేక పదవులు దక్కాయి. ఇక కాకినాడ పోర్టు కేంద్రంగా ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి సాగించిన బియ్యం దందా పై అనేక రకాల ఆరోపణలు ఉండేవి. అమరావతిలో ఆళ్ల రామకృష్ణారెడ్డి ఏ స్థాయిలో చిచ్చుపెట్టారో తెలియంది కాదు. ఇక రాయలసీమ ప్రాంతాన్ని ఏలారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. తాడిపత్రి కింగ్ గా తనను తాను ప్రకటించుకున్నారు కేతిరెడ్డి పెద్దారెడ్డి. గుడ్ మార్నింగ్ ధర్మవరం పేరుతో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి చేసిన హడావిడి అంతా ఇంత కాదు. వైయస్ అవినాష్ రెడ్డి అయితే కడప తనదే అన్నట్టు కవా చలాయిస్తుండేవారు. అయితే గత కొంతకాలంగా వీరు సైలెంట్ గా ఉన్నారు. విజయసాయి రెడ్డి అయితే పార్టీకి గుడ్ బై చెప్పేసి బయటకు వెళ్లిపోయారు. ఉన్న రెడ్డి సామాజిక వర్గం నేతలు ఎవరూ మాట్లాడడం లేదు.

**ఆ బాధ్యతలన్నీ కాపు నేతలకే..**

జగన్ చేపడుతున్న పార్టీ కార్యక్రమాల విషయంలోనూ.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపడుతున్న ఆందోళన కార్యక్రమాల్లోనూ రెడ్డి సామాజిక వర్గం నేతలు కనిపించడం లేదు. కనీసం పార్టీ క్యాడర్ తో కలిసి ముందుకెళ్లడం లేదు. రాష్ట్ర రాజధాని అమరావతి అంశం నుంచి జగన్ ప్రతిపాదించిన మావిగన్ వివాదం వరకు.. వైసీపీ కాపు నేతలే సారథ్యం వహిస్తుండడం విశేషం. పేర్ని నాని, అంబటి రాంబాబు, గుడివాడ అమర్నాథ్, బొత్స సత్యనారాయణ వంటి వైసీపీ కాపు నేతలే ఇప్పుడు ఆ పార్టీకి దిక్కుగా మారారు. మధ్యలో విడదల రజిని, జోగి రమేష్ లాంటి వారు కనిపిస్తున్నారు. పార్టీని ముందుకు తీసుకెళ్లడంలోనూ.. ప్రత్యర్థులను విమర్శించడంలోనూ.. ప్రభుత్వ నిర్ణయాలను వేలెత్తి చూపడంలోనూ వైసీపీ కాపు నేతలు ప్రథమ పాత్ర పోషిస్తున్నారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు రెడ్డి సామాజిక వర్గం నేతలు గ్రేడ్ 1 లో ఉంటారు. కాపు నేతలు గ్రేడ్ 2 లో ఉంటారు. ప్రతిపక్షానికి వస్తే మాత్రం వివాదాలను కాపు నేతలపై తోస్తారు. సేఫ్ జోన్ లో రెడ్డి సామాజిక వర్గం నేతలు ఉంటారు..

## బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అరెస్ట్!



పాటు టీజీ భరత్ పై సంచలన ఆరోపణలు చేశారు. ఓ పరిశ్రమ ఏర్పాటు విషయంలో 45 కోట్ల రూపాయల లంచం ముట్టినట్లు ఆరోపించారు. దీనిపై మంత్రి టీజీ భరత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి నోటీసులు జారీ చేశారు. సరైన సమాధానం చెప్పకుంటే మాత్రం అరెస్టు చేసే అవకాశం ఉంది.

**దూకుడు పెంచుతున్న యువనేత..**

ఇటీవల బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి దూకుడు పెంచుతున్నారు. నేరుగా కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారు. అరెస్టుకు భయపడేది లేదని తేల్చి చెబుతున్నారు. జైలులో మొక్క నాటేనని.. జైలుకు వెళ్లి అది ఎంత పెరిగిందో చూస్తాను అంటూ సెటైరికల్ గా మాట్లాడారు. దీనిపై నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి కూడా సీరియస్ గా స్పందించారు. గట్టిగానే కామెంట్స్ చేశారు. మరోసారి దీనిపై స్పందిస్తూ బైరెడ్డి శబరి, ఆయన తండ్రి రాజశేఖరరెడ్డిని ఉద్దేశిస్తూ అనేక రకాల వ్యాఖ్యలు చేశారు సిద్ధార్థ రెడ్డి. మరోవైపు మంత్రి టీజీ భరత్ తో పాటు ఆయన తండ్రి టీజీ వెంకటేష్ పై కూడా ఆరోపణలు చేశారు. దీంతో కర్నూలు జిల్లాలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఇప్పుడు మంత్రి భరత్ ఫిర్యాదుతో సిద్ధార్థ రెడ్డి పై కేసు నమోదయింది.

**ఇప్పటికే అవినీతిపై అభియోగాలు..**

అయితే ఈసారి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అరెస్టు ఉంటుందన్న టాక్ నడుస్తోంది. వాస్తవానికి ఆడుదాం ఆంధ్ర అవినీతిలో అప్పటి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్గా ఉన్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సైతం చోటు ఉందని విజిలెన్స్ విచారణలో తేలింది. అప్పటి క్రీడల శాఖ మంత్రి రోజా తో పాటు సిద్ధార్థ రెడ్డి పై సైతం అభియోగాలు వచ్చాయి. ఆ కేసులోనే సిద్ధార్థ రెడ్డి అరెస్టు ఉంటుందన్న టాక్ నడిచింది. అయినా సరే సిద్ధార్థ రెడ్డి వెనక్కి తగ్గడం లేదు. నేరుగా ప్రభుత్వ పెద్దలపై విమర్శలు చేస్తున్నారు. అందుకే ఆయన అరెస్టు తప్పదన్న టాక్ పొలిటికల్ వర్గాల్లో ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# కేంద్రమంత్రిగా ఛాన్స్ ఎవరికి?!

అందుకే ఆయన తొలగింపు ఖాయమా? పొలిటికల్ సర్కిల్స్లో దీనిపైనే ప్రచారం నడుస్తోంది. త్వరలో కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ఉంటుందన్న ప్రచారం నేపథ్యంలో.. తెలంగాణ రాజకీయ వర్గాల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్ అవుతోంది.

**కుమారుడి వివాదంతో..**

తెలంగాణ రాజకీయాల్లో పెను ప్రకంపనలకు దారితీసింది బండి సంజయ్ కుమారుడి వివాదం. దీంతో ఒక్కసారిగా బండి సంజయ్ గ్రాఫ్ పడిపోయింది. భారతీయ జనతా పార్టీ భావజాలానికి అసలు సిసలైన నాయకుడు బండి సంజయ్. ఏబీవీపీ ద్వారా బిజెపి రాజకీయాలను వంట పట్టించుకున్న నేత. కార్పొరేటర్ స్థాయి నుంచి ఎంపీగా ఎదిగిన తీరు ప్రత్యేకం. 2005లో కరీంనగర్ 48వ డివిజన్ నుంచి కార్పొరేటర్ గా సంజయ్ విజయం సాధించారు. 2019, 2024 సార్వత్రిక ఎన్నికల్లో కరీంనగర్ నుంచి ఎంపీగా గెలిచారు. 2014, 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. తెలంగాణ బిజెపి అధ్యక్షుడిగా పార్టీని ముందుకు నడిపించిన తీరు అద్భుతం. అందుకే ఆయనకు కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కింది. దూసుకు వెళ్తున్న వేళ అనూహ్యంగా ఆయన కుమారుడు లైంగిక వేధింపుల కేసులో చిక్కుకున్నాడు. దీంతో హై కమాండ్ ఆయనను మంత్రివర్గం నుంచి తొలగించనున్నట్లు ప్రచారం నడుస్తోంది.

**ఇద్దరిదీ మంచి నేపథ్యం..**

అయితే ప్రధానంగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ కుమారుడు. అనూహ్యంగా బిజెపి గూటికి చేరారు. 2019 ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన కెసిఆర్ కుమార్తె, కల్వకుంట్ల కవిత పై గెలిచి జాతీయస్థాయిలో గుర్తింపు సాధించారు. 2024 ఎన్నికల్లో గెలిచిన ఆయన కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కుతుందని భావించారు. ఇప్పుడు బండి సంజయ్ ను తప్పిస్తే.. ధర్మపురి అరవింద్ కు చాన్స్ ఇస్తారని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం ఉంది. మరోవైపు ఈటెల రాజేందర్ పేరు కూడా వినిపిస్తోంది. మొన్నటి ఎన్నికల్లో భువనగిరి ఎంపీ స్థానం నుంచి పోటీ చేసి గెలిచారు భారతీయ జనతా పార్టీ తరఫున. తెలంగాణ రాజకీయాల్లో కీలక నేతగా ఎదిగారు రాజేందర్. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటులో క్రియాశీలక పాత్ర పోషించారు. 2004 నుంచి 2018 వరకు ఆయన ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చారు. 2023 ఎన్నికల్లో మాత్రం ఓడిపోయారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా గెలిచారు. కేంద్ర మంత్రి పదవి ఆశించారు. కానీ వివిధ సమీకరణలో భాగంగా దక్కలేదు. ఇప్పుడు కచ్చితంగా ఆయనకు విస్తరణలో ఛాన్స్ దక్కుతుందన్న టాక్ నడుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలకు షాక్!

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** తమిళనాడులో అన్నాడీఎంకె రెబల్ ఎమ్మెల్యేలకు షాక్ తప్పదా? వారికి మంత్రి పదవులు ఇచ్చేందుకు విజయ్ సుముఖంగా లేరా? వారికి మంత్రి పదవులు ఇస్తే తప్పుడు సంకేతాలు వెళ్తాయని భావిస్తున్నారా? అందుకే మొండి చేయి చూపనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. తమిళనాడు రాజకీయాల్లో అన్నాడీఎంకె తిరుగుబాటు ఎమ్మెల్యేల వ్యూహం పూర్తిగా బెడిసి కొట్టినట్లు తెలుస్తోంది. విజయ్ ప్రభుత్వంలో మంత్రి పదవులు దక్కించుకొని చక్రం తిప్పాలని ఆశించిన రెబల్ ఎమ్మెల్యేల పరిస్థితి అగమ్య గోచరంగా మారినట్లు తెలుస్తోంది. ముందు నుయ్యి.. వెనుక గొయ్యి లా మారినట్లు సమాచారం. అన్నా డీఎంకే తిరుగుబాటు ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కేటాయిస్తామని జరుగుతున్న ప్రచారంలో ఎంత మాత్రం నిజం లేదని.. టీవీకే వర్గాలు చెబుతుండడం ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది.

**అన్నా డీఎంకేను విభేదించి**

అన్నా డిఎంకెలో చీలిక తెచ్చి చాలామంది ఎమ్మెల్యేలు విజయ్ నేతృత్వంలోని టీవీ కేకు మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. బలపరీక్షలు విజయ్ నెగ్గుకు రావడానికి ప్రధాన కారణం అన్న డీఎంకే తిరుగుబాటు ఎమ్మెల్యేలు. అయితే వీరందరికీ మంత్రి పదవులు ఇవ్వాలని ఆలోచన సాగినప్పటికీ.. కూటమిలోని కాంగ్రెస్తో పాటు మిగతా రాజకీయ పక్షాలు తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. అన్నా డీఎంకే తిరుగుబాటు ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇస్తే తాము ఊరుకునేది లేదని.. అది కూటమి ధర్మానికి విరుద్ధమని స్పష్టం చేస్తూ విజయ్ పై ఒత్తిడి పెరిగినట్లు తెలుస్తోంది. మిత్రపక్షాల నుంచి ఎదురైన ఈ తీవ్ర వ్యతిరేకతతో విజయ్ వెనక్కి తగ్గినట్లు సమాచారం.. అందుకే మీకు మంత్రి పదవులు లేవని అన్న డీఎంకే రెబల్ ఎమ్మెల్యేలకు తేల్చి చెప్పడంతో వారు ఒక్కసారిగా షాక్ కు గురైనట్లు తెలుస్తోంది.

**పొలిటికల్ జంక్షన్ లో ఆ ఎమ్మెల్యేలు..**

తాజా పరిణామాల నేపథ్యంలో అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు పొలిటికల్ జంక్షన్ లో నిలబడాల్సి వచ్చింది. మంత్రి పదవులు ఆశించి వారు విజయ్ కూటమిలో చేరారు. కానీ కేవలం ఎమ్మెల్యేలు గానే ఉండాలని.. మంత్రి పదవులు ఇస్తే ఊరుకునేది లేదని కూటమినేతల హెచ్చరిస్తున్నారు. దీంతో విజయ్ వారికి మొండి చేయి చూపాల్సి వచ్చింది. ఇదే పరిస్థితి మున్ముందు కొనసాగితే తాము అనుకున్నది సాధించలేం అని.. అన్నా డీఎంకే రెబల్ ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. తిరిగి సొంత గూటికి చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఆ ప్రయత్నాలు ఏవి వర్కౌట్ అయ్యేలా లేవు. చూడాలి మరి ఏం జరుగుతుందో???

# తెలంగాణలో కొత్త పార్టీ!

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** బండి సంజయ్ కొత్త పార్టీ పెడతారా? ఆ ప్రచారంలో నిజం ఎంత? ఇలా జరుగుతున్న ప్రచారం వెనుక ఉన్నది ఎవరు? నిజంగా ఆయన ఆ సాహసం చేస్తారా? లేకుంటే ఆయనను ఇబ్బంది పెట్టేందుకు జరుగుతున్న ప్రచారమా? తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్ లో దీనిపైనే చర్చ నడుస్తోంది. ఈ ప్రచారంపై స్పందించారు బండి సంజయ్. గులాబీ పార్టీ సోషల్ మీడియా వేదికగా తనపై జరుగుతున్న దుష్ప్రచారానికి బండి సంజయ్ గట్టి కౌంటర్ ఇచ్చారు. తాను భారతీయ జనతా పార్టీని వీడి కొత్త పార్టీ పెట్టబోతున్నానంటూ వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. అవన్నీ పుకార్లు మాత్రమేనని తేల్చి చెప్పారు. కావాలనే కొందరు మైండ్ గేమ్ ఆడుతున్నారని మండిపడ్డారు.



**గత కొద్ది రోజులుగా వివాదం..**

గత కొద్దిరోజులుగా బండి సంజయ్ కుమారుడి వివాదం తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్ లో నడుస్తున్న సంగతి తెలిసిందే. బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పై లైంగిక పరమైన ఆరోపణలు వచ్చాయి. ఫోక్సో కేసు నమోదు అయ్యింది. నాటకీయ పరిణామాల నడుమ తన కుమారుడిని పోలీసులకు అప్పగించారు బండి సంజయ్. ప్రస్తుతం ఆయన కుమారుడు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఇటువంటి సమయంలో తన చుట్టూ జరుగుతున్న దుష్ప్రచారంపై స్పందించారు బండి సంజయ్. భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. నేనేంటో.. నా సిద్ధాంతాలేంటో ఇక్కడి ప్రజలందరికీ తెలుసని.. నిజమైన కమిట్మెంట్ తో పనిచేసే ప్రతి బిజెపి కార్యకర్తకు ఒకటే కోరిక ఉంటుందని.. తన చివరి శ్వాస విడిచాక పార్థివ దేహం పై బిజెపి కండువా కప్పాలని కోరుకుంటారని.. నా ఆశయం కూడా అదే అని స్పష్టం చేశారు. తద్వారా తనపై వస్తున్న కొత్త పార్టీ పుకార్లకు ఆయన చెక్ పెట్టారు.

**గులాబీ పార్టీ టార్గెట్..**

ప్రధానంగా గులాబీ పార్టీ బండి సంజయ్ ను టార్గెట్ పెట్టుకుంది. ఎందుకంటే తెలంగాణలో తనను అధికారం నుంచి దూరం చేశారన్న కోపం ఆ పార్టీకి ఉంది. అందుకే బండి సంజయ్ కుమారుడి వివాదం వెనుక ఆ పార్టీదే ప్రధాన పాత్ర. మరోవైపు గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బండి సంజయ్ ను పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేస్తూ వచ్చారు. ఆ పార్టీకి చెందిన క్షేత్రస్థాయి కార్యకర్తల వరకు సంజయ్ ను టార్గెట్ చేసుకున్నారు. అందుకే ఇప్పుడు బీఆర్ఎస్ ఆడుతున్న గేమ్ ఇదంతు చెప్పే ప్రయత్నం చేశారు బండి సంజయ్. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ పాలన నడుస్తోందని.. కెసిఆర్ కుటుంబ రాజకీయ ఉనికి కోసమే తనపై ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నారంటూ మండిపడ్డారు. భారత రాష్ట్ర సమితి అధికారం కోల్పోవడానికి తానే కారణం అని.. అందుకే తనను టార్గెట్ చేసి కుట్ర ప్రకారం అన్ని చేయిస్తున్నారని క్లారిటీ ఇచ్చారు బండి సంజయ్. తాను కొత్త పార్టీని ఏర్పాటు చేస్తానని జరుగుతున్న ప్రచారంలో ఎంత మాత్రం నిజం లేదని క్లారిటీ ఇచ్చారు.

## రోడ్డు పక్కన తాటిముంజలు తిన్న చంద్రబాబు దంపతులు

### కార్మికుడితో ముచ్చిటించి యోగక్షేమాలు ఆరా



చిత్తూరు: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన సతీమణి భువనేశ్వరి పాతరోజులను గుర్తు తెచ్చుకున్నారు. బుధవారం సీఎం దంపతులు కుప్పంకు బయలుదేరారు. ఈ క్రమంలో రహదారి పక్కన తాటి ముంజలు అమ్ముతున్న ద కార్మికుడి వద్ద సీఎం దంపతుల వాహనం ఆగింది. వారు స్వయంగా వాహనం దిగి, ఆ కార్మికుడి వద్ద తాటి ముంజలను కొనుగోలు చేయడమే కాకుండా, ఆయనతో ఎంతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ విషయాన్ని సీఎం తన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'కల్తీ లేదు... కార్బైడ్ లేదు.. పురుగు మందుల గోల లేదు.. మా కుప్పం ప్రజల మనసుల్లాంటి స్వచ్ఛమైన, చల్లనైన తాటి ముంజలు రోడ్డు పక్కన ఆగి తింటుంటే ఎంతో హాయిగా ఉంది' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. చిన్ననాటి రోజులు జ్ఞాపకానికి వచ్చాయన్నారు. తాటి ముంజలు అమ్మే వ్యక్తి కుటుంబ పరిస్థితులు, వ్యాపారం, యోగక్షేమాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి తన వద్దకు వచ్చి సాదాసీదాగా మాట్లాడటంతో ఆ కార్మికుడు ఆనందంలో మునిగిపోయాడు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రజల కష్టం, వారి జీవన విధానం, సహజసిద్ధమైన ఆహారాల ప్రాధాన్యం గురించి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం దంపతులు చూపిన ఈ నిరాడంబరత, అప్యాయతలను అక్కడున్న స్థానికులు ఎంతో ప్రశంసించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# చెన్నారం చెరువులో

# అక్రమ మట్టి దందాకు బ్రేక్!

## సంచలనం సృష్టించిన నిఘా దర్యాప్తు కథనం

## క్షేత్రస్థాయికి పరుగులు తీసిన జిల్లా యంత్రాంగం

## టిప్పర్లు, హిటాచీల తరలింపు --ప్రజల హర్షాతిరేకాలు!

## వ్యవస్థను కదిలించిన అక్షరాయుధం.. క్రైమ్ మిర్రర్ కు ప్రజలు కృతజ్ఞతలు.

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):**

"భూతల్లి గుండెల్లో గునపపు పోటు.. చెన్నారం చెరువులో నిలువుదోపిడీ" అంటూ 'క్రైమ్ మిర్రర్' దినపత్రికలో ప్రచురితమైన, సంచలనాత్మక దర్యాప్తు కథనం జిల్లా అధికార యంత్రాంగంలో తీవ్ర అలజడి సృష్టించింది. చెరువు పూడికతీత, రైతుల పేరిట ఇటుక బట్టీల దందా అంటూ, సాగుతున్న బహుకోణాల దోపిడీని, దానికి కొందరు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు, నీటిపారుదల, మైనింగ్ శాఖల అధికారులు తోడైన తీరును, క్రైమ్ మిర్రర్ బట్టబయలు చేసింది. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ఉన్నతాధికారుల కళ్ళు తెరిపించేలా, నిబంధనలను తుంగలో తొక్కి సాగుతున్న ఈ పగటి దొంగతనాన్ని, సమాజం ముందు ఉంచింది.

**క్రైమ్ మిర్రర్' కథనానికి స్పందన**







### రంగంలోకి ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు

క్రైమ్ మిర్రర్ పత్రికలో కథనం ప్రచురితమైన కొన్ని గంటల్లోనే, జిల్లా ఉన్నతాధికారులు తీవ్రంగా స్పందించారు. వార్తలోని తీవ్రతను, ప్రజా ఆందోళనను గమనించిన కలెక్టరేట్, మైనింగ్, ఇరిగేషన్ ఉన్నత విభాగాల ఆదేశాల మేరకు, ఉన్నతాధికారుల బృందం, అత్యవసరంగా చెన్నారం చెరువు ప్రాంతానికి పరుగులు తీసింది. క్షేత్రస్థాయిలో జరుగుతున్న తవ్వకాలను, ధ్వంసమవుతున్న చెరువు కట్టలను, ప్రత్యక్షంగా పరిశీలించిన అధికారులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి కచ్చితమైన ప్రమాణాలు లేకుండా, భారీ యంత్రాలతో నల్లమట్టిని తరలిస్తున్న వైనాన్ని నిర్ధారించుకున్నారు.

### 'క్రైమ్ మిర్రర్'కు వెల్లువెత్తిన కృతజ్ఞతలు

అక్రమ నల్లమట్టి దందాకు అడ్డుకట్ట వేసి, తమ గ్రామాన్ని, చెరువును, రోడ్లను కాపాడిన 'క్రైమ్ మిర్రర్' పత్రికకు, క్షేత్రస్థాయి ప్రతినిధులకు చెన్నారం, చుట్టు పక్కల గ్రామ ప్రజలు, రైతాంగం కృతజ్ఞతలు తెలియజేశారు. అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై మా కళ్ల ముందే చెరువును మింగేస్తుంటే, ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఉన్నామని, మా ఆవేదనను అక్షరబద్ధం చేసి, ప్రభుత్వం కదిలేలా చేసిన 'క్రైమ్ మిర్రర్' నిజమైన ప్రజా పత్రికని కొనియాడారు. దుమ్ము ధూళి, కాలుష్యంతో నరకం చూసిన మాకు, ఈ రోజు ప్రశాంతత లభించిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. పత్రికా రంగం యొక్క అసలైన విధిని, సామాజిక బాధ్యతను 'క్రైమ్ మిర్రర్' మరోసారి నిరూపించింది. కేవలం వార్తలను ప్రచురించడమే కాకుండా, బాధితుల పక్షాన నిలిచి, వ్యవస్థలో కదలిక తెచ్చి, తప్పును సరిదిద్దే వరకు పోరాడే తత్వమే క్రైమ్ మిర్రర్‌ను, ప్రజల గుండెల్లో నిలిపింది. ఈ విజయం అక్రమార్కుల గుండెల్లో వణుకు పుట్టించడమే కాక, బాధ్యతాయుతమైన జ జర్నలిజంకి మకుటాయమానంగా నిలిచింది...

### తక్షణ చర్యలు -- పనుల నిలిపివేత, యంత్రాల తరలింపు

క్షేత్ర స్థాయి విచారణకు వచ్చిన ?అధికారులు ఏమాత్రం, ఆలస్యం చేయకుండా అక్రమ తవ్వకాలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు. చెరువు గర్భాన్ని గుల్ల చేస్తున్న భారీ హిటాచీలను, తరలింపునకు సిద్ధంగా ఉన్న వందలాది టిప్పర్లను, చెరువు పరిసర ప్రాంతాల నుండి తక్షణమే దూరంగా తరలించారు. నిబంధనలు ఉల్లంఘించిన సదరు కాంట్రాక్టర్లకు, వీరికి సహకరించిన స్థానిక అధికారులపై, విచారణకు ఆదేశిస్తూ తదుపరి చర్యలు చేపట్టారని తెలుస్తుంది..!? పనులు మళ్లీ ప్రారంభం కాకుండా ఉండేందుకు, ఆ ప్రాంతంలో నిఘాను పెట్టారని ప్రచారం జరుగుతుంది. చెన్నారం చెరువు చుట్టుపక్కల వందలాది ఎకరాల రైతులకు సాగునీటి ఆధారం, పశువులకు తాగునీటి వనరు అయిన చెన్నారం చెరువు.. అడ్డగోలు తవ్వకాల వల్ల చెరువు కట్టలు బలహీనపడి, వర్షాకాలంలో చెరువు తెగిపోయే ప్రమాదం పొంచి ఉందని, క్రైమ్ మిర్రర్ కథనం ద్వారా ఈ ప్రమాదం ముందే తప్పింది. భూగర్భ జల మట్టం పడిపోకుండా చెరువు పర్యావరణ వ్యవస్థ దెబ్బతినకుండా, కాపాడటంలో ఈ చర్య అత్యంత కీలకమైనది.

- కోట్లాది రూపాయల విలువైన అత్యంత సారవంతమైన నల్లమట్టిని, ఇటుక బట్టీల వ్యాపారులకు, ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుంటూ, ప్రజాధనాన్ని కొల్లగొడుతున్న కాంట్రాక్టర్ల నెట్‌వర్క్‌ను క్రైమ్ మిర్రర్ కథనం బద్దలు కొట్టింది. ప్రభుత్వ ఖజానాకు రావలసిన రాయల్టీలను ఎగ్గొడుతూ, సాగుతున్న ఈ సమాంతర దందాను అడ్డుకోవడం ద్వారా, సహజ వనరుల దోపిడీ ఆగిపోయిందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.
- ప్రజాపాలన నినాదాన్ని గాలికి వదిలేసి, ప్రైవేటు కాంట్రాక్టర్లకు ఊడిగం చేస్తున్న, కొందరు స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారుల అపవిత్ర బంధానికి, ఈ చర్య ఒక గట్టి హెచ్చరికనే చెప్పుకోవాలి. నియోజకవర్గ ప్రజాప్రతినిధి పేరు చెప్పుకుని, బుకాయిస్తున్న శక్తుల వెనుక ఉన్న అసలు సదరు వ్యక్తిగత వ్యక్తి, సూత్రధారులను, ఈ స్పందన ఆత్మరక్షణలో పడేసింది.. గుమ్మడి కాయల దొంగ ఎవరంటే నిజానికి, ఆ దొంగే జబ్బలు సరుసుకోవటం ఇప్పుడు చర్చనియాంశంగా మారింది.. తనకు తానే బయట పడుతూ.. హంగామా చెయ్యడం విడ్డూరం..!?

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
GHMC
hmda Growing Global
TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

### స్కానింగ్ కేంద్రాల్లో నిబంధనలు తప్పనిసరి: డీఎంహెచ్ఓ డా.అనిత




**మంచిర్యాల,మే 20 (క్రైమ్ మిర్రర్):** గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ నియంత్రణ లింగ ఎంపిక నిషేధ చట్టం-1994 ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం, వాటి గురించి అడగడం కూడా చట్టరీత్యా నేరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత తెలిపారు. బుధవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు.జిల్లాలో పనిచేస్తున్న స్కానింగ్ కేంద్రాలు, స్త్రీ వైద్య నిపుణుల వద్ద ఉన్న స్కానింగ్ మిషన్లు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో అందుతున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. 'బేటీ బచావో-బేటీ పడావో' కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలని సూచించారు. గర్భిణీల పర్యవేక్షణ, అల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషన్ల తనిఖీలు, రికార్డుల నిర్వహణ, సి-సెక్షన్ ఆడిట్‌లు నిర్వహించాలన్నారు. మహిళా సంఘాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.ప్రతి స్కానింగ్ కేంద్రంలో పీసీపీఎన్‌డీటీ చట్టానికి సంబంధించిన పుస్తకాలు, స్కానింగ్ మిషన్ల వివరాలు ప్రదర్శించాలని ఆదేశించారు. స్కానింగ్ కేంద్రాల్లో అనుమతి లేని ఫొటోలు ఉండరాదని, గర్భిణీలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఆసుపత్రి సేవల రుసుములు, సర్టిఫికెట్లు గోడలపై ప్రదర్శించాలని తెలిపారు.కొత్త స్కానింగ్ మిషన్లు కొనుగోలు చేసేముందు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలని, పాత మిషన్ల తొలగింపునకు శాఖ అనుమతి తప్పనిసరిగా పొందాలని స్పష్టం చేశారు. మూసివేసిన స్కానింగ్ కేంద్రాల పరికరాల విక్రయ వివరాలు శాఖకు అందించాలని సూచించారు.జిల్లాలో భ్రూణహత్యల నివారణకు కమిటీ సభ్యులందరూ సహకరించాలని కోరారు. స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేసి లోపాలు గుర్తిస్తే మెమోలు జారీ చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డా. అరుణశ్రీ, డా. శ్రీదేవి, డా. సుధాకర్, డా. అభినవ్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, డీపీవో ప్రశాంతి, సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ హారిక, వైద్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# దుర్గానగర్‌లో ఘనంగా ప్రారంభమైన రోస్ట్ అండ్ ఫ్రైస్ - ఫ్రైమ్ నెస్ట్ కేఫ్

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం



గండిపేట్. క్రైమ్ మిర్రర్: రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ దుర్గానగర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన రోస్ట్ అండ్ ఫ్రైస్ - ఫ్రైమ్ నెస్ట్ కేఫ్ ను బుధవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఘనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.కేఫ్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి యజమాని యంజాల నగేష్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి కేఫ్‌ను ప్రారంభించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేఫ్‌లో అందుబాటులో ఉంచిన ఆహార పదార్థాలు, వినియోగదారులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తూ కొత్త వ్యాపార సంస్థలను ప్రారంభించడం ఆనంద దాయకమని అన్నారు. ఇటువంటి ఆధునిక కేఫ్‌లు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తాయని తెలిపారు. వ్యాపార రంగంలో యువత మరింత ముందుకు రావాలని, ప్రభుత్వం కూడా వ్యాపా రాభివృద్ధికి అనుకూల వాతావరణాన్ని కల్పిస్తోందని పేర్కొన్నారు.రోస్ట్ అండ్ ఫ్రైస్ - ఫ్రైమ్ నెస్ట్ కేఫ్" లో కుటుంబ సభ్యులు, యువత కోసం ప్రత్యేక వాతావరణం, రుచికరమైన ఆహార పదార్థాలు, తక్షణ ఆహార వంటకాలు మరియు కేఫ్ సదుపా యాలు అందుబాటులో ఉండనున్నాయని నిర్వాహ కులు తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కేఫ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

# ఎడిటోరియల్

4
గురువారం
21-5-2026

జీవితం అంటేనే ఒక అద్భుతమైన సెల్యులాయిడ్ కావ్యం. ఈ ప్రయాణంలో కొన్ని దారులు పూలపాన్పులా సాగిపోతే, మరికొన్ని దారులు ముళ్ళకంచెల మధ్య, కటిక చీకట్లను అలముకుని భయపెడుతుంటాయి. కానీ, మిత్రమా! ఒక్క పరమ సత్యాన్ని మనం ఎప్పటికీ మరువకూడదు ఆ కారుచీకటే మనకు వెలుగు యొక్క అసలైన విలువను పరిచయం చేస్తుంది. నిశిరాత్రి లేకపోతే ఉషోదయానికి అందం లేదు.కఠినమైన కష్టాలు ఎదురుకాకపోతే సాధించే విజయానికి అర్థమే లేదు. ఈ జీవన సూత్రాన్ని కాలం ప్రతిరోజూ మనకు నిశ్శబ్దంగా బోధిస్తూనే ఉంటుంది, దాన్ని ఆస్వాదించే హృదయం, అర్థం చేసుకునే పరిణతి మనకు ఉంటే చాలు.చరిత్ర పుటలను ఒక్కసారి తిరగేస్తే, మహానాయకులెవ్వరూ పూలబాటల్లో, సుఖాల ఊయలలో జన్మించలేదు.



## చీకటిని శపించకు...

# నీలోని వెలుగును వెలికితీసుకో!

మహాత్మా గాంధీ జైలు గోడల వెనుక అనుభవించిన ఆ చీకటి రాత్రులే, ఆయనను ప్రపంచాన్ని కదిలించిన సత్యాగ్రహ స్ఫూర్తిగా మలిచాయి. బాబాసాహెబ్ అంబేద్కర్ అనుభవించిన సాంఘిక వివక్ష, అవమానాల తాలూకు గాయాలు అందరికీ తెలిసినవే. కానీ, ఆ నొప్పే ఆయనను నవభారత రాజ్యాంగ నిర్మాతగా మార్చింది. క్రీడా ప్రపంచంలో ఒలింపిక్స్ వేదికపై వరుసగా మూడుసార్లు పరాజయాల నిరాశను చవిచూసినా, నాల్గవ సారి మొక్కవోని దీక్షతో నిరాశను గెలిచి పతకం ముద్దాడిన క్రీడాకారిణి స్వర్ణా జీవితం మనకు స్ఫూర్తిదాయకం. ఇవన్నీ ఒకే ఒక నిజాన్ని చాటుతున్నాయి చీకటి అనేది మనిషిలో నిద్రిస్తున్న అసలైన వెలుగును, విశ్వరూపాన్ని బయటకు తీస్తుంది.జీవితం అనే మహా ప్రస్థానంలో కారుచీకటి లేకపోతే వెలుగుకు అసలు గుర్తింపే లేదు,ఆ నిశిరాత్రే ప్రకృతి నేర్పే పరమ సమతుల్యత. ఇక్కడ ఎదురయ్యే బాధలు శాపాలు కాదు, మనల్ని మానసిక పరిణతి వైపు నడిపించే బలమైన అనుభవ పాఠాలు. నిజానికి, ఓటమి అనే కఠిన గురువు నేర్పే చేదు నిజాలు గెలుపు ఇచ్చే క్షణికమైన అహంకారం మనకు ఎన్నటికీ నేర్పలేదు. మనిషి అంతరంగాన్ని శోధించి, అతడిని ఉన్నతుడిగా మార్చేది భోగభాగ్యాలు కాదు కాలం విసిరిన సవాళ్ల మధ్య అతడు ధైర్యంగా ఎదుర్కొన్న చీకటి రోజులు మాత్రమే. అందుకే, వెలుగు గురించి వేదికలపై గొప్పగా మాట్లాడే అర్హత రావడానికి ముందే మనిషి చీకటిలోని నిశ్శబ్దాన్ని, ఆ నొప్పుల లోతును స్వయంగా అనుభవించి తీరాలి.జీవితంలో ఎదురయ్యే బాధలను మనం శాపాలుగా భావించకూడదు. అవి మనిషిని అంతఃచేతన పరంగా బలంగా మార్చే అద్భుత పాఠాలు. ఈ నిజాన్ని మనస్ఫూర్తిగా అంగీకరించినప్పుడే మనిషిలో నిజమైన మానసిక పరిపక్వత, స్థితప్రజ్ఞత సిద్ధిస్తాయి. బాధలు చుట్టుముట్టినప్పుడు సహజంగానే మనం కాసేపు ఆగిపోతాం, కుంగిపోతాం, మానసికంగా అలసిపోతాం. కానీ, అదే నిశ్శబ్ద సమయంలో మనలోపల ఏదో ఒక సరికొత్త రగిలే శక్తి మొలకెత్తుతూ ఉంటుంది. ఆ అంతర్గత శక్తిని ఎవరైతే సకాలంలో గుర్తిస్తారో, వారే రేపటి విజేతలుగా నిలుస్తారు.

నెట్ వేసి వేటాడే ఒక సాధారణ మత్స్యకారుడు తుఫాను రాత్రి సముద్రపు అలలతో ఎంతగా పోరాడతాడో, ఉదయాన్నే సురక్షితంగా తీరానికి చేరినప్పుడు అతనికి అర్థమవుతుంది ఆ సముద్రం యొక్క అసలు రౌద్ర సుందర రూపం ఏంటో! బాధలూ అంతే, వాటిని అనుభవించి గట్టెక్కినవారికే జీవితం యొక్క లోతు తెలుస్తుంది.

ఓటమి నేర్పే చేదు నిజాలను, గెలుపు మనకు ఎన్నటికీ నేర్పలేదు. ఇది వినడానికి కొంచెం కఠినంగా అనిపించవచ్చు, కానీ ఇది అక్షర సత్యం. ఒక విద్యార్థి పరీక్షలో విఫలమైతే, ఆ విఫలమే అతని ప్రిపరేషన్‌లో ఎక్కడ లోపం జరిగిందో స్పష్టంగా తెలియజేస్తుంది. ఒక వ్యాపారవేత్త తీవ్ర నష్టాలను చవిచూస్తే, ఆ నష్టాలే అతనికి మార్కెట్ గమనాన్ని, వ్యూహాలను బోధిస్తాయి. ఒక కళాకారుడు విమర్శలను ఎదుర్కొంటే, ఆ విమర్శలే అతని కళను మరింత నిశితంగా, సుందరంగా మలుస్తాయి. ఓటమి అనేది పాఠాలు నేర్పే ఒక కఠినమైన గురువు అవును, క్రమశిక్షణ నేర్పే గురువు, కానీ ఖచ్చితంగా నిజమైన గురువు.కష్టాల కాలమే మనలోని అసలైన ధైర్యాన్ని, సత్తాను బయటకు తీస్తుంది. అంతా సవ్యంగా సాగిపోయే మంచి రోజుల్లో మనకు ప్రత్యేకంగా ధైర్యం అవసరం లేదు. సుఖసమయాల్లో ఏ వ్యక్తిత్వమూ పరీక్షకు నిలబడదు. కానీ, ఆర్థిక సంక్షోభం, ఆప్తుల దూరం, ఆకస్మిక అనారోగ్యం, సమాజంలో ఎదురయ్యే అవమానాలు ఇవే మనిషి అంతరంగాన్ని నిలువునా పరీక్షిస్తాయి. అటువంటి కఠిన సమయాల్లో మనం ప్రదర్శించే నిబ్బరం, నిదానం, స్థిరమైన ఆశావాదం అవే మనలోని అసలైన ధైర్యానికి ప్రతీకలు. ఆ ధైర్యమనే ఆయుధాన్ని కాలం అనే చీకటే మనకు బహుమతిగా ఇస్తుంది. అందుకే, నీ చుట్టూ ఉన్న చీకటిని చూసి శపించకు అది నీలోని నిద్రిస్తున్న సింహాన్ని జాగృతపర్చడానికి వచ్చిన ఒక అద్భుత అవకాశం అని గమనించు.ప్రతి నల్లని రాత్రి ప్రకృతి పరంగా మనకు ఇచ్చే సందేశం ఒక్కటే చీకటి ఎప్పటికీ శాశ్వతం కాదు. రాత్రి ఎంత సుదీర్ఘంగా, నల్లగా ఉన్నా తెల్లవారుజామున తూర్పున వెలుతురు రేఖలు రావడం ఖాయం. ఆ చీకటి రాత్రిలోనే కదా నక్షత్రాలు సైతం అత్యంత ప్రకాశవంతంగా మెరిసే అవకాశం దక్కించుకునేది! కాలంలో రాత్రి ఎంత సుదీర్ఘంగా అనిపించినా, ఉదయం రాకుండా ఏ శక్తీ ఆపలేదు. అలాగే మన వ్యక్తిగత జీవితంలో కష్టాల కాలం ఎంత పొడవుగా సాగినా, ఆ తర్వాత తప్పకుండా సంతోషాల వసంతం వస్తుంది మనకు నమ్మకముంటే, పట్టుదల ఉంటే, ఆశ అనే దీపాన్ని వదల్లేకపోతే!జీవితంలో వెలుగు కోసం నిరంతరం అన్వేషించే వాడికే ఆశ యొక్క అసలు విలువ తెలుస్తుంది. ఆశ అనేది కేవలం ఒక ఆలోచనో, భావనో కాదు అది మనిషిని అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో సైతం ముందుకు నడిపించే ఒక అదృశ్య ప్రాణశక్తి. గాయపడిన మనసుకు మాత్రమే ఇతరుల తాలూకు గుండె కోత, బాధ సులభంగా అర్థమవుతాయి ఎందుకంటే సొంత అనుభవం మనిషిలోని సానుభూతిని, మానవత్వాన్ని లోతుగా పెంచుతుంది. జీవితంలో కష్టపడి పైకొచ్చిన వాడికే, తోటి శ్రామికుడి వ్యథ అర్థమవుతుంది. పడి లేచిన వాడికే, కింద పడిన ఇతరులకు చేయి అందించి పైకి లేపడం తెలుస్తుంది. అందుకే, చీకటి మార్గాల్లో నడిచి గెలిచిన వారే సమాజంలో అద్భుతమైన నాయకులుగా, నమ్మకమైన మిత్రులుగా, గొప్ప మానవతావాదులుగా అవతరిస్తారు.

కష్టాలను చూసి భయపడి ఆగిపోయేవాడు చరిత్రలో శాశ్వతంగా ఓడిపోతాడు ఆ కష్టాలను ఎదురించి నిలిచి దాటేవాడే ఇతరులకు ఒక మార్గదర్శిగా మారుతాడు. ఈ వాక్యం కేవలం మాట కాదు, ఒక అద్భుతమైన జీవిత సూత్రం. కష్టాలు ఎదురైనప్పుడు మన ముందు రెండు దారులు ఉంటాయి ఒకటి భయపడి ఆగిపోవడం, రెండు ధైర్యంగా ప్రయాణాన్ని కొనసాగించడం. ఆగిపోయే పిరికివాడికి ఆ కష్టమే గమ్యస్థానంగా మారిపోతుంది. కానీ, పట్టుదలతో కొనసాగే వీరుడికి ఆ కష్టం కేవలం ఒక చిన్న మజిలీ మాత్రమే అవుతుంది. ప్రపంచంలో విజయం సాధించిన ప్రతి ఒక్కరి చరిత్ర చూస్తే ఒకే ఒక పోలిక కనిపిస్తుంది వారు ఎక్కడా ఆగిపోలేదు. పడ్డారు, తడబడ్డారు, మళ్లీ లేచారు, పరుగెత్తారు!మనిషి వ్యక్తిత్వాన్ని ఉన్నతంగా మార్చేది విలాసవంతమైన సుఖం కాదు అనుకోకుండా ఎదురైన చీకటి. సుఖాల్లో మునిగితేలుతున్నప్పుడు మనకు మారాలనే ఆలోచనే రాదు. అంతా సవ్యంగా, అనుకూలంగా సాగుతున్నప్పుడు మనం కొత్తగా ఎందుకు ఆలోచిస్తాం? కానీ, కష్టాలు మాత్రమే మనలను లోతుగా ఆలోచించేలా చేస్తాయి, మానసికంగా పరిపక్వత వైపు నడిపిస్తాయి, సమాజంలో గొప్పవారిగా తయారుచేస్తాయి. ఒక సాధారణ బంగారు ముద్దను నిప్పుల్లో వేసి కాల్చి, సుత్తెతో కొట్టినప్పుడే అది ఒక సుందరమైన ఆభరణంగా మారుతుంది. ఒక ముడి వజ్రం నిరంతరం రాపిడికి గురైనప్పుడే ప్రపంచం మెచ్చేలా తళతళ మెరుస్తుంది. మనిషి జీవితం కూడా అంతే లోకం విసిరే ఒత్తిళ్లలో, నొప్పులలో, కఠినమైన పరీక్షలలో నలిగినప్పుడే ఒక అద్భుతమైన వ్యక్తిత్వంగా తీర్చిదిద్దబడతాడు.అందుకే, వెలుగు గురించి వేదికలపై ఉపన్యాసాలు ఇచ్చే ముందు చీకటిని స్వయంగా అనుభవించాలి. కేవలం పుస్తకాలు చదివి ఉపన్యాసాలు ఇచ్చేవారి మాటల్లో ప్రాణం ఉండదు, అనుభవం అసలే ఉండదు. కానీ, జీవితం నేర్పిన కఠిన పాఠాలను అనుభవించి చెప్పేవారి మాటలు నేరుగా ఎదుటివారి హృదయాలను తాకుతాయి. నొప్పి అంటే ఏంటో తెలిసినవాడే ఆ నొప్పిలో ఉన్న తోటివారికి నిజమైన మానసిక మద్దతును ఇవ్వగలడు. చీకటి సందుల్లో నడిచి గమ్యాన్ని చేరినవాడే, వెలుగు వైపు వెళ్లే సరైన దారిని ఇతరులకు చూపించగలడు. అందుకే, అనుభవం అనే గురువును గుండె నిండా నమ్మాలి ఆ గురువు మనల్ని ఎన్నటికీ మోసం చేయదు.కారుచీకటి రాత్రులకే ఉదయాల తాలూకు అసలు విలువ తెలుస్తుంది ఇది కేవలం కవుల ఊహాజనిత కవిత్వం కాదు, అనుభవజ్ఞులు చెప్పిన జీవన సత్యం. చీకటిని ఓపికతో భరించిన మనసు మాత్రమే తెల్లవారిన వెలుగును మనసారా ఆస్వాదించగలదు. కష్టాల కడలిని దాటిన హృదయమే, జీవితంలో చిన్న సంతోషం వచ్చినా పరమానందాన్ని పొందుతుంది. అసలైన జీవితమంటేనే అది సుఖదుఃఖాల, వెలుగుచీకట్ల ఒక అందమైన సమ్మేళనం. ఒకటి లేకపోతే మరొకదానికి ఉనికే లేదు, ఒకటి మరొకదాన్ని మరింత అర్థవంతం చేస్తుంది.కాలం మనకు ఇచ్చే చీకటే మనలోని అసలైన అంతర్గత వెలుగును వెలికితీస్తుంది. నేటి కష్టం రేపటి విజయానికి బలమైన పునాది. నేటి కన్నీటి నొప్పి, రేపటి నీ అజేయమైన శక్తికి మూలం. నేటి చీకటి, రేపటి నీ వెలుగు ప్రస్థానానికి ఒక అద్భుతమైన నేపథ్యం. కాబట్టి, మిత్రమా! ఈ క్షణంలో నువ్వు ఏ కటిక చీకటిలో, నిరాశలో ఉన్నా దయచేసి అక్కడే ఆగిపోకు. నీలోనే ఒక అద్భుతమైన ప్రకాశవంతమైన వెలుగు దాగి ఉంది, అది సరైన సమయంలో బయటకు రావడానికి కాలం వేచి చూస్తోంది. వెలుగు కోసం నిరంతరం ఎదురుచూసే ఆశే నీ నిజమైన బలం ఆ ఆశను బలంగా పట్టుకో, అదే నీ విజయతీరానికి చేర్చే అఖండ జీవన జ్యోతి!



డా .సూర్యదేవర
రామకృష్ణ ,
9490754169

# మంగ్లీ చుట్టూ అలుముకున్న మైక్రోఫైనాన్స్ వివాదం

తెలుగు జానపద సంగీత రంగంలో అత్యంత ప్రసిద్ధి పొందిన గాయని మంగ్లీ (అసలు పేరు: సత్యవతి రాథోడ్ ) గురించి ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వేగంగా వ్యాప్తి చెందుతున్న ఒక ప్రచారం తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. మైక్రోఫైనాన్స్ కుంభకోణంలో ఆమె పేరు ముడిపడి ఉందని కొన్ని వర్గాలు చేస్తున్న ఈ ఆరోపణల వెనుక వాస్తవమేమిటో పరిశీలించడమే ఈ వ్యాసం లక్ష్యం.హైదరాబాద్ సమీప ప్రాంతం నుంచి వచ్చిన మంగ్లీ తెలంగాణ జానపద సంగీతానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. పేదరికంలో పుట్టి, సంగీతం ఒక్కటే ఆసరాగా జీవన పోరాటం చేసి, అత్యంత ప్రజాదరణ పొందిన తారగా ఎదిగారు.

అయితే ఒక కళాకారుడి జీవితం ఎంత ప్రకాశవంతంగా ఉంటే, అంత చీకటి నీడలు కూడా వెంటాడుతాయనే అనుభవం మంగ్లీకీ తప్పలేదు. ఇటీవలి కాలంలో ఆమె పేరుతో సామాజిక మాధ్యమాల్లో వ్యాప్తి చెందుతున్న మైక్రోఫైనాన్స్ వివాదం ఇందుకు ఒక ఉదాహరణ.సామాజిక మాధ్యమాల్లో చెలరేగుతున్న ఈ ప్రచారం ప్రకారం మంగ్లీ పేరు, ప్రభావం, ముఖఛాయాన్ని ఉపయోగించుకొని కొన్ని మైక్రోఫైనాన్స్ సంస్థలు గ్రామీణ మహిళలను మోసగించాయని, ఆమె అందులో ప్రత్యక్ష లేదా పరోక్ష భాగస్వామి అని



ఆరోపణలు చేయబడుతున్నాయి. ఈ ఆరోపణలు ముఖ్యంగా మూడు రూపాల్లో వ్యాప్తి చెందుతున్నాయి. మొదటిది, ఆమె పేరుతో వచ్చే ప్రకటనలను చూసి మహిళలు డబ్బు పెట్టుబడి పెట్టారని.రెండవది, ఆమె పేరు ఉపయోగించుకొని ఏజెంట్లు రుణగ్రస్తులను మభ్యపెట్టారని.మూడవది, ఆమె ఈ వ్యాపారాల్లో ఒక పెట్టుబడిదారు లేదా ప్రచార కర్తగా వ్యవహరించారని.ఇటువంటి ఆరోపణలు ఎంత వేగంగా వ్యాపించాయంటే, సోషల్ మీడియా వేదికలపై వేలాది షేర్లు, వందలాది వీడియోలు, అనేక యూట్యూబ్ ఛానళ్లలో బ్రేకింగ్ న్యూస్ రూపంలో ఇవి ప్రసారమయ్యాయి. ప్రేక్షకుల కుతూహలాన్ని రెచ్చగొట్టే శీర్షికలతో, ఉత్తేజపరిచే చిత్రాలతో ఈ వీడియోలు వైరల్ అయ్యాయి.సామాజిక మాధ్యమాల్లో వేగంగా వ్యాపించే ప్రతి ఆరోపణ నిజమే అయి ఉండదు వాస్తవ దర్యాప్తు లేకుండా వ్యక్తుల పరువు ప్రతిష్టలు ధ్వంసం చేయడం ఒక సామాజిక నేరం.ఈ వివాదాన్ని అన్ని కోణాల్లో పరిశీలించినప్పుడు, ఆసక్తికర అంశాలు వెలుగులోకి వస్తాయి. మొట్టమొదట మనం అర్థం చేసుకోవలసిన విషయం ఏమిటంటే ఒక పేరుతో ఆరోపణలు రావడం, ఆ ఆరోపణలు నిరూపించబడటం రెండూ వేర్వేరు విషయాలు.మైక్రోఫైనాన్స్ రంగంలో భారతదేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సెలబ్రిటీ పేర్లను అనధికారికంగా వినియోగించే ఒక క్రమం గడచిన కొన్నేళ్ళుగా కనిపిస్తోంది. కొన్ని అవకాశవాద సంస్థలు ప్రసిద్ధ కళాకారుల ఫొటోలు, పేర్లు, గళాన్ని నకిలీ ఆడియో రూపంలో ఉపయోగించి గ్రామీణ ప్రాంత ప్రజలను మోసం చేసిన సందర్భాలు రికార్డులో ఉన్నాయి. ఇదే పరిస్థితి మంగ్లీ విషయంలో జరిగి ఉంటే, దానికి ఆమె బాధ్యురాలు కాదు ఆమె పేరు దుర్వినియోగం చేసిన వారు బాధ్యులు.రెండవ కోణంలో పరిశీలిస్తే మంగ్లీ గతంలో కొన్ని వ్యాపార బ్రాండ్ ప్రచారాల్లో పాల్గొన్నారు. ఏ సెలబ్రిటీ అయినా బ్రాండ్ అంబాసెడర్ గా వ్యవహరించడం చట్టబద్ధమైన వ్యాపారం. అయితే, సదరు సంస్థ తర్వాత మోసపూరిత వ్యాపారాలకు పాల్పడినప్పు డు, అంబాసెడర్‌ను నేరుగా బాధ్యులుగా చేయడం న్యాయసంగతం కాదు. ఇందుకు పలు న్యాయనిపుణులు మద్దతు తెలిపే అభిప్రాయాలు నమోదు అయి ఉన్నాయి.నేటి డిజిటల్ యుగంలో, సెలబ్రిటీలు వందల కొద్దీ ఉత్పత్తులను, సేవలను ప్రమోట్ చేస్తూ ఉంటారు. అయితే, ఒక సెలబ్రిటీ ఒక సంస్థకు ప్రచారకర్తగా వ్యవహరించేటప్పుడు, ఆ సంస్థ యొక్క పూర్తి ఆర్థిక లావాదేవీలను, అంతర్గత పారదర్శకతను తనిఖీ చేసే పరిజ్ఞానం లేదా వనరులు వారికి ఉండవు. ఆ సంస్థ చట్టబద్ధంగా రిజిస్టర్ అయి ఉన్నంత వరకు, వారు దానిని ఒక వాణిజ్య అవకాశంగానే చూస్తారు. ఒకవేళ ఆ సంస్థ భవిష్యత్తులో మోసాలకు పాల్పడితే, ఆ బాధ్యత ఆయా నియంత్రణ సంస్థలదే (=వస్త్రబ్రీఫ్‌శీతీఎ దీశీఐఅవం) తప్ప, ప్రచారకర్తది కాదు. అనేక సందర్భాల్లో, సెలబ్రిటీలు తాము ప్రమోట్ చేసే సంస్థల మోసాలకు బాధితులుగా మారిన ఉదాహరణలు కూడా ఉన్నాయి. కాబట్టి, ఆరోపణల తీవ్రతను బట్టి కాకుండా, చట్టపరమైన ఆధారాల బట్టి నిర్ణయాలు తీసుకోవాలి.ఆరోపణ 1 ,మంగ్లీ మైక్రోఫైనాన్స్ కంపెనీలో నేరుగా పెట్టుబడి పెట్టారు. ఇప్పటి వరకు ఎటువంటి అధికారిక రికార్డులు, న్యాయపరమైన పత్రాలు, ఆర్థిక డాక్యుమెంట్లు బహిరంగంగా అందుబాటులో లేవు. ఆరోపణ నిరూపించబడలేదు.ఆరోపణ 2, ఆమె పేరు నకిలీగా ఉపయోగించబడింది ఇది మోసగాళ్ళు తమ లాభం కోసం చేసిన పని. ఇది ఆమె నేరుగా పాల్గొన్నారని నిరూపించదు.ఆరోపణ 3,ఆమె అవగాహనతో ప్రచారాలు చేశారు ఒకవేళ అలా జరిగి ఉంటే, ఆ సంస్థ నేరాలకు ఆమె పూర్తి నైతిక, చట్టపరమైన బాధ్యత వహించాలా అనే ప్రశ్నకు న్యాయ నిపుణులు మిశ్రమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.ఈ వివాదంలో మనం గమనించవలసిన ఒక ముఖ్యమైన అంశం సామాజిక మాధ్యమాలు నేడు ఒక సమాంతర కోర్టు గా వ్యవహరిస్తున్నాయి. వాస్తవ దర్యాప్తు, సాక్ష్యాధారాలు, చట్టపరమైన విచారణ లేకుండా లక్షలాది మంది ప్రేక్షకుల ముందు ఒక వ్యక్తిని నేరస్తుడిగా నిర్ణయించడం ఒక ప్రజాస్వామ్య సమాజంలో ఆమోదయోగ్యం కాదు. ఇది న్యాయసూత్రాలకు విరుద్ధం.మంగ్లీ లాంటి వ్యక్తి అట్టడుగు వర్గాల నుండి వచ్చి, లక్షలాది మంది పేద మహిళలకు స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి పై ఇటువంటి ఆరోపణలు వ్యాపించడం వెనుక అనేక కారణాలు ఉండవచ్చు. రాజకీయ ద్వేషం, పోటీదారుల కుతంత్రం, ౧ౡా కోసం మీడియా అతిశయం, లేదా నిజంగా కొందరు మోసపోయిన వారి ఆందోళన ఏది అయినా కావచ్చు. కానీ ఏ కారణం అయినా నిరూపణ లేకుండా ఒక వ్యక్తిని అపరాధిగా తీర్మానించడం చట్టవ్యతిరేకం.

ఈ మొత్తం వివాదంలో మనం నేర్చుకోవలసిన అతిపెద్ద పాఠం ఆర్థిక అక్షరాస్యత. మైక్రోఫైనాన్స్ సంస్థలు లేదా పెట్టుబడి పథకాలు ఎంచుకునే టప్పుడు, ఆ సంస్థలకు ఉన్న అనుమతులు (=దీ× లేదా సంబంధిత ప్రభుత్వ శాఖల గుర్తింపు), నిబంధనలు క్షుణ్ణంగా పరిశీలించుకోవాలి. కేవలం సెలబ్రిటీల ముఖం చూసి డబ్బు పెట్టుబడి పెట్టడం ప్రమాదకరం. బాధ్యతాయుతమైన పౌరులుగా మనం సెలబ్రిటీల కంటే మన ఆర్థిక భద్రతకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి.మంగ్లీ గనుక ఈ ఆరోపణలపై స్పందిస్తే, ఆమె వైపున అనేక న్యాయమైన వాదనలు సాధ్యమవుతాయి. ఒక్కటి ఆమె పేరు, చిత్రాలు అనధికారికంగా మోసపూరిత సంస్థలు ఉపయోగించి ఉంటే, ఆమె స్వయంగా బాధితురాలు. రెండు ఆమె ఒకవేళ అమాయకంగా ఏదైనా సంస్థతో అనుబంధం పెట్టుకొని ఉంటే, దానికి సంబంధించి ప్రొఫెషనల్ సలహాదారుల మార్గదర్శనంలో నిర్ణయాలు తీసుకుని ఉంటారు. మూడు ప్రతి సెలబ్రిటీ తాము ప్రచారం చేసే ప్రతి బ్రాండ్ యొక్క ఆర్థిక నైతికతను సంపూర్ణంగా ధ్రువీకరించే అవకాశం లేదు.దేశంలో అనేక ప్రముఖ నటులు, క్రీడాకారులు, గాయకులు బ్రాండ్ ప్రచారాలు చేసిన తర్వాత ఆ కంపెనీలు మోసపూరిత వ్యాపారాలు చేస్తే, ప్రతి సందర్భంలో న్యాయ నిపుణులు సెలబ్రిటీని నేరుగా దోషిగా పరిగణించలేదు. ఆర్థిక నేరాల విచారణలో "ఎవఅం తీఋ" అంటే నేర ఉద్దేశం నిరూపించబడాలి కేవలం పేరు ఉందన్న మాత్రాన నేరం ఆపాదించలేరు.ఈ సందర్భంలో మీడియా సంస్థలు, డిజిటల్ పాత్రికేయులు తమ బాధ్యతను గుర్తించాలి. ఒక వ్యక్తిపై ఆరోపణలు రాగానే వాటిని నిజాలు గా ప్రసారం చేయడం జర్నలిస్టిక్ ప్రమాణాలకు విరుద్ధం. ఆరోపణలు మరియు నిరూపించబడిన నేరాలు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రేక్షకులకు స్పష్టంగా తెలియజేయడం ఏ మంచి పాత్రికేయుడికైనా ప్రాథమిక విధి.మైక్రోఫైనాన్స్ సమస్యలు నిజంగా గ్రామీణ తెలంగాణలో తీవ్రమైన అంశాలు. అనేక మంది మహిళలు ఇటువంటి సంస్థల వల్ల నష్టపోయారు అనేది వాస్తవం. అయితే ఆ బాధితుల న్యాయం కోసం పోరాటం నిరూపించబడని ఆరోపణలతో ఒక కళాకారిణిని లక్ష్యంగా చేసుకోవడం ద్వారా జరగదు. అది నిజంగా మోసం చేసిన సంస్థలు, వ్యక్తులను గుర్తించడం, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా జరగాలి. ఆరోపణలలో నిర్ధారించబడిన వాస్తవాధారాలు ప్రస్తుతానికి బహిరంగ మూలాల్లో అందుబాటులో లేవు. సామాజిక మాధ్యమాల్లో వ్యాపించే ఆరోపణలు చాలాసార్లు అతిశయంగా, పక్షపాతంగా, ముందే తీర్మానించిన ఉద్దేశంతో రూపొందించబడతాయి. మంగ్లీ విషయంలో పోలీసు కేసు, న్యాయస్థానం ఆదేశం, లేదా అధికారిక ప్రభుత్వ దర్యాప్తు జరిగినట్టు ఎటువంటి ధ్రువీకృత సమాచారం అందుబాటులో లేదు.ప్రజల విశ్వాసాన్ని, మంగ్లీ పరువు ప్రతిష్టలను, మరియు వాస్తవ నిజాయితీని గౌరవిస్తూ చెప్పవలసిన మాట ఇది.ఆరోపణలు వినండి, కానీ నిరూపణ కోసం వేచి ఉండండి. ఒక కళాకారిణిని ప్రేమించడం అంటే ఆమెపై వచ్చే ప్రతి ఆరోపణను అంధంగా విశ్వసించడం కాదు అలాగే ప్రతి ఆరోపణను తిరస్కరించడమూ కాదు. వివేకంతో ఆలోచించడం, అధికారిక దర్యాప్తుకు అవకాశం ఇవ్వడం, న్యాయం జరగనీయడం ఇదే ఒక బాధ్యతాయుతమైన పౌరుడి ధర్మం. పుకార్ల వల్ల ఎవరి జీవితం దెబ్బతినకూడదు, అదే సమయంలో చట్టం తన పని తాను చేసుకుపోవాలి. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో సంయమనం పాటించడమే అత్యుత్తమ మార్గం.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 21-5-2026


# ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కొందుర్గు మండల ప్రజలకు ఒక వరం..

## అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల...

## కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే.పురుషోత్తం రెడ్డి...

**క్రైమ్ మిర్రర్ :కొందుర్గు :-** రాష్ట్రంలో పేద విద్యార్థులందరికీ మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తుందని కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొవ్వూరి పురుషోత్తం రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు మండల కేంద్రంలో సుమారు 200 కోట్లతో ప్రభుత్వం నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణ పనులను పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో పలువురు మండల నాయకులు పరిశీలించారు. ఇటీవలే స్లాబ్ కార్యక్రమం పూర్తి చేశారని మరిన్ని పనులు చకచకా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల రూపకల్పనకు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పట్టుదలతో నియోజకవర్గానికి పాఠశాల మంజూరు కాగా ఎంతో ఉదారతతో వెనుకబడిన కొందుర్గు మండలానికి ఈ పాఠశాలను కేటాయించి తన ప్రేమాభిమానాన్ని ఈ ప్రాంతంపై చాటుకున్నారని పురుషోత్తం రెడ్డి వివరించారు. పనులు ఎంతో నాణ్యతతో జరుగుతున్నాయని ఈ ప్రాంతాన్ని అత్యంత విద్యాభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఈ ప్రాంతం ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని అన్నారు. వీర్లపల్లి శంకర్ శాసనసభ్యుడిగా అయినప్పటి నుండి ఇప్పటివరకు కొందుర్గు ఉమ్మడి మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారని ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువస్తున్నారని గుర్తు చేశారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలను పరిశీలించిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, మాజీ ఎంపీటీసీలు మల్లేష్ గౌడ్, అంజి రెడ్డి, సీనియర్ నాయకులు రాములు గౌడ్, ఎస్సీ సెల్ నరేందర్,నరేందర్ గౌడ్, రాజ్ కుమార్,మాదారి నర్సింలు, శ్రీనువాస్ రెడ్డి, శివకుమార్, సిద్ధు, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు..



# ప్రభుత్వ విద్యాసంస్థల్లో సివిల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.. జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు**

**యాదాద్రి జిల్లా,మే 20,క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి జిల్లాలోని వివిధ విద్యాసంస్థల్లో కొనసాగుతున్న సివిల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మినీ మీటింగ్ హాల్ లో జిల్లా పరిధిలోని పీఎంశ్రీ పాఠశాలలు, కేజీబీవీలు, భవిత కేంద్రాలు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, సంక్షేమ హాస్టళ్లలో జరుగుతున్న నిర్మాణ, మరమ్మతు పనుల పురోగతి పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావుతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి అన్ని మరమ్మతుల పనులు, కేజీబీవీల నాబార్డ్ పనులు, సివిల్ రిపేర్లు పనులు పూర్తిచేసి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను కూడా వచ్చే నెలలో పూర్తి అయ్యేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నిర్మాణాల్లో ఎలాంటి లోపాలు లేకుండా ఇంజినీరింగ్ అధికారులు తరచూ పర్యవేక్షణ నిర్వహించాలని తెలిపారు. ప్రతి పనికి గడువులు నిర్ణయించి నిరంతరంగా మానిటరింగ్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎంప్లాయిమెంట్ మరియు బీసీ సంక్షేమ అధికారి సాహితీ, టీజీ ఈడబ్ల్యూ ఐడీసీ డి.ఈ. శివకుమార్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఈఈ దాసయ్య, జిల్లా విద్యాశాఖ ఇంచార్జ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగార్, టీజీ ఈడబ్ల్యుఐడిసి ఏఈలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు కంటెంట్ రైటర్లు కావలెను

**సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం**



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

**9393929595**





# ఆన్‌లైన్ ఫార్మసీలకు వ్యతిరేకంగా మెడికల్ షాపుల బంద్ స్వచ్ఛందం!

**బాలానగర్, మే 20 (క్రైమ్ మిర్రర్) :** ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం నిర్వహించిన ఒక రోజు మెడికల్ షాప్స్ బంద్ బాలానగర్ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. ఆన్‌లైన్ ఫార్మసీల విధానాన్ని నిరసిస్తూ వ్యాపారులు తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేశారు. ఈ సందర్భంగా మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ.. ఆన్‌లైన్ ఫార్మసీల వల్ల సాంప్రదాయ రిటైల్ ఔషధ రంగానికి జరుగుతున్న భారీ నష్టాలను వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆన్‌లైన్ వేదికలపై నిషేధిత డ్రగ్స్ (మందులు) విక్రయాలు బహిరంగంగా సాగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఎప్పుడో నిషేధించిన మందులు కూడా ఆన్‌లైన్‌లో సులభంగా లభిస్తున్నాయని, ఇలాంటి అక్రమ విక్రయాలను ప్రభుత్వం వెంటనే అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బంద్ నేపథ్యంలో మేడ్చల్ జిల్లా కమిటీ ప్రతినిధులు కోశాధికారి నాగరాజు నేతృత్వంలో బాలానగర్ సీఐ నర్సింహా రాజును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బంద్ ఉద్దేశాలను, నిరసన వివరాలను ఆయనకు క్షుణ్ణంగా వివరించారు. ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన సీఐ నర్సింహా రాజు.. అత్యవసర వైద్య సేవల దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శాంతియుత వాతావరణంలో నిరసనలు తెలపాలని అసోసియేషన్ ప్రతినిధులకు సూచించారు. ఈ నిరసన కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ కోశాధికారి నాగరాజు, ఉపాధ్యక్షుడు వి. శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్నం శ్రీనివాస్, కైసేర్, సభ్యులు వెంకట్, వెంకటేష్, బాలానగర్ ఔషధ వ్యాపారులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం

**చౌటుప్పల్,మే 20,క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం కమిటీ సాధారణ సమావేశమును వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు రైతుల కొరకు మార్కెట్ యార్డులో నూతనముగా నిర్మించిన షెడ్డును ధాన్యం నిలువ కొరకు గోదాముగా మార్చుటకు, ధర్మారెడ్డి పల్లిలో ఉన్న ప్రభుత్వ స్థలంలో నూతన గోదాము నిర్మాణం కొరకు హైదరాబాద్ సంచాలకులు వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు తగు ప్రతిపాదనలు పంపించడం, రైతుల సౌకర్యార్థం టార్పాలింగ్ 1000 సప్లై కొరకు జిల్లా కలెక్టర్కు లేఖ వ్రాయడం వంటి వాటిని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ మోగుదాల పావని, పిఎసిఎస్ చైర్మన్ ఎలిమినేడు ఏనుగు రఘు మారెడ్డి, బోయ వెంకట్, కే శంకర్,ఢిల్లీ చంద్రకళ,కే నవీన్గౌడ్, మహమ్మద్ గౌస్ ఖాన్, సిహెచ్ వెంకట్ రెడ్డి, పబ్బు శ్రీకాంత్, మర్రి రాజిరెడ్డి, సుర్వి వెంకటేశం, డి విజయ్,జి. కృష్ణమూర్తి, నాగరాజు, ఏవో, మార్కెట్ కమిటీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

# యువత క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి

## తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** యువత చదువు క్రమశిక్షణతో పాటు, నాయకత్వ లక్షణాలు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో గత వారం నుంచి నిర్వహించిన (ఆర్పిఎల్) క్రికెట్ టోర్నమెంట్ ముఆయన ముఖ్య అతిథులుగా హాజరై గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోలి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ క్రీడలు కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కావని, యువతను ఒకే వేదికపైకి తీసుకువచ్చి స్నేహభావాన్ని పెంపొందించే సాధనమన్నారు. ముఖ్యంగా క్రికెట్ ఆటలో గెలుపు, ఓటములు సహజమని, కానీ క్రీడాస్ఫూర్తి అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రతి క్రీడాకారుడు గెలవాలనే లక్ష్యంతో ఆడాలని, అదే సమయంలో పరస్పర గౌరవం మరియు క్రమశిక్షణను పాటించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి టోర్నమెంట్‌లు మంచి అవకాశాలుగా నిలుస్తాయని పేర్కొంటూ, భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని యువతకు ఆకాంక్షించారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుట్టా రామిరెడ్డి, జిల్లా నాయకులు నాగులు నాయక్, మాజీ ఎంపీపీ గోవర్ధన్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, కల్వకుర్తి మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సింగం విజయ్ గౌడ్, సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ గణేష్, మాజీ సర్పంచ్ పవన్ కుమార్, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, తాజుదిన్, రాజు, రమేష్, నగేష్, వార్డు సభ్యులు నరేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# తోటి మిత్రుడికి క్లాస్ మేట్స్ చేయూత

## వైద్య ఖర్చులకు రూ.51వేలు అందజేత

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఎల్లకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన విద్యార్థుల్లో రాజశేఖర్ అనే వ్యక్తికి ఇటీవల ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగింది. ఆ సమాచారం అందిన వెంటనే తోటి క్లాస్ మేట్స్ అంతకలిసి 51000 వేల రూపాయల రాజశేఖర్ అందజేశారు. ఆ నిధులను వైద్య ఖర్చులకు వినియోగించుకోవాలని,తాము అండగా ఉంటామని ఆయనకు తోటి మిత్రులు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నవీన్,రాజేందర్,రవీందర్, రాఘవేంద్రర్, నర్సిములు,రాఘవేంద్రర్, రామకృష్ణ,గిరిబాబు, రాఘవేంద్రర్ రెడ్డి,విఠల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# వేద పాఠశాల శంకుస్థాపన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి

బక్రీదుకు ఈద్గాల వద్ద మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి...

ధాన్యం కొనుగోలు రవాణాలో మరింత వేగం పెంచాలి. ...

ప్రత్యేక సమగ్ర సవరణను సమర్థవంతంగా నిర్వహించాలి

యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్



**యాదాద్రి జిల్లా,మే 20, క్రైమ్ మిర్రర్:** ఈ నెల 23వ తేదీన గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి క్షేత్రంలో టెంపుల్ సిటీ వద్ద వేద పాఠశాల శంకుస్థాపనకు విచ్చేస్తున్న సందర్భంగా అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, అదనపు ఎస్పిలక్ష్మీనారాయణ, జిల్లా స్థాయి అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి పోలీస్ , రెవెన్యూ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,ఇఇఅర్ అండ్ బి,ఎస్సీ ఇరిగేషన్, ట్రాన్స్ పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పంచాయితీ,ఈఈ పంచాయతీ రాజ్, వైద్య శాఖ, ట్రాన్స్ కో , హార్టికల్చర్ డిపిఆర్ఓ,సివిల్ సప్లై , ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వివిధ శాఖలు అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా పనులు పూర్తి చేయాలన్నారు.వేదిక వద్ద అన్ని ఏర్పాట్లుచేయాలని టెంపుల్ ఈ ఈ కోరారు. టెంపుల్ సిటీ వద్ద హెలిప్యాడ్ అన్ని ఏర్పాట్లుచేయాలని ఆర్ అండ్ బి అధికారులను, భద్రత ఏర్పాట్లు, శాంతి భద్రతలు, పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్తును,భారీ కేడింగ్ పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను, అగ్నిమాపక పరికరాలను , సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖను,రోడ్ల మరమ్మత్తుల పనులను అర్.అండ్.బి ,అధికారులు , శానిటేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని, మున్సిపాలిటీ, జిల్లా పంచాయితీ శాఖ, ఈ ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ మాట్లాడుతూ...అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పని చేయాలన్నారు. వేద పాఠశాల వద్ద శంకుస్థాపన కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.అనంతరం బక్రీద్ ఏర్పాట్లపై, ధాన్యం కొనుగోలు, ప్రత్యేక సమగ్ర సవరణ , సెన్సెస్ పై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 28న పవిత్ర బక్రీద్ పండగ ఉన్నందున ఈద్గా ల వద్ద మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.బక్రీద్ పండగ దృష్టిలో పెట్టుకొని ఎలాంటి సమస్యలు లేకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయతో విధులు నిర్వహించాలని అన్నారు. మసీదుల వద్ద పటిష్టమైన పారిశుద్ధ్యం , మంచినీరు కరెంటు, వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలని అన్నారు.అలాగే జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ మాట్లాడుతూ ఈద్గాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. బక్రీద్ పండగ రోజున మసీదుల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు.ధాన్యం కొనుగోలు రవాణాలో మరింత వేగం పెంచాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటా ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. సరిపడా హమాలీలను పెట్టుకుని కొనుగోలైన ధాన్యం త్వరగా లోడింగ్ చేసి మిల్లులకు తరలించాలన్నారు.ప్రత్యేక సమగ్ర సవరణ, మ్యాపింగ్ ప్రక్రియలో బిఎల్ఓ ల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాలకు అనుగుణంగా మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. మండల తాసిల్దార్లను ఆదేశించారు. ఖచ్చితమైన ధ్రువీకరణ సరైన డేటా నమోదులో పారదర్శకతతో పనిచేయాలన్నారు. జన గణన -2027 మొదటి విడతలో భాగంగా ఇంటింటి సర్వే సక్రమంగా పారదర్శకంగా జరిగేలా చూడాలన్నారు .ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించి, నమోదు చేయాలని ఆదేశించారు.అందరి వివరా లు గోప్యంగా ఉంచాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి,డిఆర్డిఏ నాగిరెడ్డి, పోలీస్ అధికారులు, తాహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ,సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

### యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి జిల్లా, మే 20,క్రైమ్ మిర్రర్ :** డబల్ బెడ్ రూమ్,ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం వీసీ హాల్ లో జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మౌళిక వసతులపై,ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్, యంపిడిఓ, హౌసింగ్, మున్సిపాలిటీ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లడుతూ... డబుల్ బెడ్, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఇంకా ఏఏ పనులు పెండింగ్ లో ఉన్నాయని , ప్రస్తుతం జరుగుతున్న పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు . అన్ని పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని,ప్రతి ఇంటికి సంబంధించిన పనులను త్వరగా పూర్తిచేసి ఉపయోగం లోకి తేవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఇందిరమ్మ పథకం కింద మంజూరు చేసిన ఇండ్లను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా గ్రామీణ అభివృద్ధి నాగిరెడ్డి,హోసింగ్ పి డి అలివేలు,ఏ ఈ శ్రీరాములు, యం పి డి ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలి.

### సర్పంచ్ అరుణబందయ్య గౌడ్



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అక్నాపూర్ సర్పంచ్ అరుణబందయ్య గౌడ్ అన్నారు.బుధవారం నవాబ్ పేట్ మండల పరిధిలోని అక్నాపూర్ గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ అరుణబందయ్య గౌడ్ భూమి పూజచేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ రూ.10 లక్షలతో గ్రామంలోని ప్రేమ్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించామని చెప్పారు.గ్రామాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను నివారించేందుకు కృషి చేస్తానని అన్నారు.గ్రామ అభివృద్ధికి సంబంధించిన ప్రతి అంశంలో గ్రామప్రజల సూచనలు,సహకారం అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంజీవులు,వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి చంద్రకళ,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గోరక్ష కార్యకర్తల అక్రమ అరెస్టులు...

### ప్రజాస్వామ్య హక్కుల అణచివేతపై ఆగ్రహం

**బాలానగర్, మే 20 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బబ్బుగూడ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ గోవుల తరలింపులు, గోవధం, అక్రమ క్రయవిక్రయాలకు వ్యతిరేకంగా నిర్వహించనున్న "చలో బబ్బుగూడ" కార్యక్రమానికి పిలుపునిచ్చిన గోరక్ష కార్యకర్తలను పోలీసులు తెల్లవారుజామునే అదుపులోకి తీసుకోవడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. బుధవారం ఉదయం సుమారు 5 గంటల సమయంలో కార్యకర్తలను వారి ఇళ్ల వద్ద నుంచే పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి, ముందుగా సనత్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం అక్కడి నుండి కుల్సుంపుర పోలీస్ స్టేషన్‌కు మార్చినట్లు సమాచారం. అరెస్టు అయిన వారిలో కంచి మహేందర్, కృష్ణా గౌడ్, భార్గవ్ గౌడ్, హరి ప్రసాద్, విజయ్,గోగికర్ రోహిత్ ఉన్నారు. ఈ సందర్భంగా గోరక్ష కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేయడానికి వచ్చిన గోభక్తుల గొంతును ప్రభుత్వం, పోలీసులు అణిచివేయాలని ప్రయత్నించడం ఖండనీయమని పేర్కొన్నారు. గోవుల రక్షణ కోసం పోరాడుతున్న వారిపై ఈ విధమైన అక్రమ అరెస్టులు చేయడం అన్యాయమని, గోమాత సంరక్షణ కోసం తమ ఉద్యమం మరింత ఉధృతంగా కొనసాగుతుందని కార్యకర్తలు స్పష్టం చేశారు."గోమాత రక్షణ కోసం మా పోరాటం ఆగదు... కొనసాగుతుంది"




## విద్యుత్ తీగ తగిలి బర్రె మృతి



**సంస్థాన్ నారాయణపురం, మే 20(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెరువు గ్రామపంచాయతీ పరిధిలోని, నాగవారిగూడెం ఏనుగు యాదిరెడ్డి పొలం వద్ద సర్వీస్ వైరుకు ఉన్న సపోర్టు వైరు, తెగిపడింది.దానిని గమనించకుండా, రైతు ముఖ్యర్ల గాలయ్య తన పశువులను రోజు వారిగా వారికోతలు పూర్తి, అయినందున వరాలకున్న పచ్చి గడ్డి, కోసం బర్రెలను మేపుతున్న తరణంలో తెగి ఉన్న వైరు తగలడం వలన, బర్రె మృతి చెందడం జరిగింది.బర్రె విలువ సుమారు ఒక లక్ష, పదివేలు విలువ ఉన్నదని, ప్రభుత్వం వెంటనే, ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

## ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు

రైతులు మోతాదుకు మించి ఎరువులు వాడొద్దు

వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ వాణిశ్రీ.

గంగ్యాడలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** రైతులు మోతాదుకు మించి ఎరువులను వాడొద్దని,భూమికి మేలు చేసే సమతుల్య ఎరువులను వాడాలని వ్యవసాయ శాస్త్రవేత్త వాణిశ్రీ రైతులకు సూచించారు.నవాబ్ పేట్ మండల పరిధిలోని గంగ్యాడ గ్రామంలో సర్పంచ్ దోశడ మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాస్త్రవేత్తలు వాణిశ్రీ,పద్మజ హాజరై మాట్లాడారు.వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు విధానాలు,ఎరువుల యాజమాన్యం,చీడలు, వ్యాధుల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.తక్కువ యూరియా వాడకంతో సాగు ఖర్చు తగ్గించడం,నేల ఆరోగ్యాన్ని కాపాడటం,అవసరం మేరకే రసాయన ఎరువుల విని యోగంతో ప్రకృతిని సంరక్షించడం,పంట మార్పి డి ద్వారా సుస్థిర ఆదాయం పొందడం లాంటి అంశాల గురించి వివరించారు.మార్కెట్‌లో డిమాండ్ ఉన్న రకాలను సాగు చేయాలని,సాగు నీటిని ఆదా చేసి భావితరాలకు అందించాలని సూచించారు.నాణ్యమైన విత్తనాల ఎంపిక,పంటల్లో సమతుల్య ఎ రువుల వినియోగం, సేంద్రియ ఎరువుల తయారీ పద్ధతుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హరిశ్వర్ రెడ్డి,ఏవో జ్యోతి,పశువైద్య శాఖ వీఏఎస్ శ్రీప్రియ,ఏఈవో రమాదేవి,వార్డు సభ్యులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.




## వెయ్యి రూపాయల ప్రీమియంతో 20 లక్షల ఎస్‌బీఐ ఇన్సూరెన్స్ క్లెయిమ్

### మృతుడి కుటుంబానికి చెక్కు అందజేసిన బ్యాంక్ అధికారులు

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని అజ్జిలాపురం గ్రామానికి చెందిన, మాదగోని వెంకటేశ్వర్లు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా, ఆయన పేరిట ఉన్న ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థకు చెందిన, పర్సనల్ యాక్సిడెంటల్ పాలసీ ద్వారా 20 లక్షల ఇన్సూరెన్స్ క్లెయిమ్ మంజూరైంది. కేవలం ఒక వెయ్యి రూపాయల వార్షిక ప్రీమియంతో, లభించిన ఈ ఇన్సూరెన్స్ మొత్తానికి సంబంధించిన చెక్కును, ఎస్‌బీఐ మాల్ బ్రాంచ్ అధికారులు మృతుడి భార్య, నామినీ అయిన మాదగోని లక్ష్మీదేవికి, బ్యాంక్ సిబ్బంది సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ బాలస్వామి, సర్వీస్ మేనేజర్ మోసెస్, బ్యాంక్ సిబ్బంది ప్రియ, సావంత్, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి కోరె శ్రీకాంత్ బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఇలాంటి ఇన్సూరెన్స్ పాలసీలు విపత్కర పరిస్థితుల్లో కుటుంబాలకు ఆర్థిక భరోసానిస్తాయని, ప్రతి ఒక్కరూ బ్యాంక్ ఖాతాలతో పాటు, ఇలాంటి యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పాలసీలను తప్పకుండా తీసుకోవాలని, బ్యాంక్ అధికారులు ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. సాధారణంగా చాలా మంది బ్యాంకుల్లో ఖాతాలు తెరిచినప్పటికీ, వాటికి అనుసంధానంగా ఉండే ప్రమాద భీమా సౌకర్యాల గురించి, అవగాహన కలిగి ఉండరని, కేవలం కొద్దిపాటి వార్షిక ప్రీమియంతో లభించే, ఇలాంటి పాలసీలు దురదృష్టవశాత్తు కుటుంబ యజమానిని కోల్పోయినప్పుడు, ఆ కుటుంబం రోడ్డున పడకుండా కొండంత అండగా నిలుస్తాయని వారు స్పష్టం చేశారు. సంవత్సరానికి మూడు వెల ప్రీమియంతో 60 లక్షల బీమా కూడా, కవర్ అవుతుందని బ్యాంక్ అధికారులు తెలిపారు. బ్యాంక్ ఖాతాదారులు తమ బ్రాంచ్‌లను సంప్రదించి, తమ ఖాతాలకు బీమా రక్షణ ఉందో లేదో సరిచూసుకోవాలని, లేనిపక్షంలో వెంటనే పర్సనల్ యాక్సిడెంటల్ పాలసీలను, చేయించుకుని తమ కుటుంబాల భవిష్యత్తుకు ధీమా కల్పించుకోవాలని ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం

- తాగునీటి ట్యాంక్‌లో కోతుల మృతదేహాల కలకలం.
- కుదాభక్ష్‌పల్లిలో, సర్పంచ్ అధికారుల ఘోర నిర్లక్ష్యం.
- జిల్లా కలెక్టర్ చర్యలకు గ్రామస్తుల డిమాండ్
- స్పందించి ట్యాంక్ ను శుభ్రం చేసిన అధికారులు, స్థానిక సర్పంచ్.






**మర్రిగూడ (క్రైమ్ మిర్రర్):** అధికారుల తీవ్ర నిర్లక్ష్యం, ప్రజా ప్రతినిధుల బాధ్యతారాహిత్యం, అమాయక ప్రజల ప్రాణాలు గాల్లో దీపాల్లా మారుతున్నాయి. ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన తాగునీరు అందించాల్సిన, కనీస బాధ్యతను మరిచిన స్థానిక గ్రామ పంచాయతీ అధికారులు ఏకంగా, ప్రజల ఆరోగ్యాలతో ప్రాణాంతక చెలగాటమాడుతున్నారు. నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం, కుదాభక్ష్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల, ప్లాట్లలో తాగునీరు సరఫరా చేసే సాగర్ వాటర్ ట్యాంక్‌లో, కుళ్ళిపోయిన కోతుల మృతదేహాలు లభ్యమవడం, స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ట్యాంకులకు సరైన మూతలు లేకపోవడం, వాటిని క్రమ పద్ధతిలో పర్యవేక్షించకపోవడం వల్లే, ఈ ఘోరం జరిగిందని స్పష్టమవుతోంది. నీటి ట్యాంక్‌లో పడి కోతులు మరణించి రోజులు కావడంతో, ఆ కళేబరాలు నీటిలోనే కుళ్ళిపోతూ, ట్యాంక్ అంతా విషపూరితంగా మారిన పరిస్థితి, నిండు నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ఈ అపరిశుభ్రతను, ఘోరాన్ని కనీసం గమనించని పంచాయతీ సిబ్బంది, అదే కంపుకొడుతున్న కుళ్ళిన నీటిని, యథేచ్ఛగా గ్రామస్తులకు సరఫరా చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా సరఫరా అవుతున్న నీరు, దుర్వాసన వస్తున్నా, రంగు మారినా అధికారులు ముందస్తుగా స్పందించకపోవడం గమనార్హం. ఈ విషపూరితమైన నీటిని తాగిన కుదాభక్ష్‌పల్లి గ్రామస్తులు, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని ప్రచారం.!? కనీసం తాగునీటి ట్యాంకులను పరిశీలించాలనే జ్ఞానం కూడా, అధికారులకు లేకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు గ్రామాల్లో పారిశుధ్యాన్ని, తాగునీటి శుద్ధతను నిరంతరం పర్యవేక్షించాల్సిన పంచాయతీ కార్యదర్శి, తన విధులను పూర్తిగా గాలికి వదిలేశారని, కార్యాలయ గదులకే పరిమితమై ప్రజల ప్రాణాలను పణంగా పెట్టారని స్థానికులు మండిపడుతున్నారు. ఈ అమానవీయ, అత్యంత నిర్లక్ష్య పూరితమైన ఘటనపై, జిల్లా కలెక్టర్ తక్షణమే ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయి విచారణకు ఆదేశించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అమాయక ప్రజల జీవితాలతో ఆటలాడుకున్న వారిని ఏ హోదాలో ఉన్న తక్షణమే సస్పెండ్ చేయాలని, కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన స్పందించి, గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామస్తులకు తక్షణ చికిత్స అందించాలని, తాగునీటి ట్యాంకులను పూర్తిగా శుద్ధి చేయించి, స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయాలని, లేనిపక్షంలో బాధ్యులపై చర్యలు తీసుకునేంత వరకు, మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు చేస్తామని పలువురు కుదాభక్ష్‌పల్లి గ్రామ ప్రజలు హెచ్చరిస్తున్నారు.

**ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, సర్పంచ్ వివరణ**

ఈ ఘటనపై కుదాభక్ష్‌పల్లి సర్పంచ్, గ్రామీణ నీటి సరఫరా అధికారులు స్పందిస్తూ వివరణ ఇచ్చారు. ట్యాంకులో కోతులు పడ్డాయనే విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే, చర్యలు చేపట్టామని తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని, పారిశుధ్య కార్మికులతో వాటర్ ట్యాంక్‌ను పూర్తిగా ఖాళీ చేయించి, బ్లీచింగ్ పౌడర్, రసాయనాలతో క్షుణ్ణంగా శుభ్రం చేయించినట్లు వెల్లడించారు. అనుకోకుండా జరిగిన ప్రమాదమని, కోతులు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు ట్యాంకులో పడిపోయాయని, దీనిపై మాకు సమాచారం అందిన వెంటనే స్పందించి ట్యాంకును పూర్తిగా శుభ్రం చేయించామని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా, ట్యాంకుల మూతలకు గట్టి లాకులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. నిరంతరం తాగునీటి సరఫరాను పర్యవేక్షిస్తూ, ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.

# మధ్యతరగతి ప్రజలు నివసించే ప్రాంతాలలో ఉచిత వైద్య సేవలను అందిస్తాం

## యువతలో హార్ట్ స్ట్రోక్, బ్రెయిన్ స్ట్రోక్ ఎక్కువగా వస్తున్నాయి..టీపీసీసీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ ఉదయ్ గౌతమ్




**కూకట్ పల్లి, మే 20 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీ టెంపుల్ బస్ స్టాప్ వద్ద టీపీసీసీ డాక్టర్స్ సెల్, సరళ దేవి ఫౌండేషన్, గౌతమ్ న్యూరో కేర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన వైద్యులతో పాటు ప్రత్యేక న్యూరోకేర్ కన్సల్టెంట్ సేవలను కూడా అందించారు. మధ్యతరగతి కుటుంబాలు అధికంగా నివసించే ఈ ప్రాంతంలో ప్రజలకు ఉచిత వైద్య సేవలు, మందులు అందించడం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల పేద, మధ్యతరగతి కాలనీల వరకు ఈ కార్యక్రమాలను విస్తరిస్తున్నామని టీపీసీసీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ ఉదయ్ గౌతమ్ పేర్కొన్నారు. కోవిడ్ మహమ్మారి తర్వాత రక్తనాళాల్లో బ్లడ్ క్లాట్స్ సమస్యలు పెరిగాయని, యువతలో హార్ట్ స్ట్రోక్, బ్రెయిన్ స్ట్రోక్ కేసులు అధికమవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు మెడికల్ స్టూడెంట్స్, డాక్టర్లు కలిసి అవసరమైన జాగ్రత్తలు, మందుల వినియోగంపై సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రక్త పరీక్షలు, నరాల పరీక్షలు, బాడీ కంపోసిషన్ అనాలిసిస్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు.

# బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికుడి వద్ద 8 కిలోల గాంజా పట్టివేత

## శంషాబాద్ ఎయిర్పోర్ట్‌లో కస్టమ్స్ అధికారుల తనిఖీల్లో వెలుగులోకి వచ్చిన డ్రగ్స్ కేసు

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో కస్టమ్స్ అధికారులు భారీగా గాంజాను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్‌కు చేరుకున్న ఓ ప్రయాణికుడి లగేజ్ బ్యాగేజీలో సుమారు 8 కిలోల గాంజా గుర్తించారు.సాధారణ తనిఖీల్లో భాగంగా ప్రయాణికుడి లగేజ్‌ను స్కానింగ్ చేయగా అనుమానాస్పద వస్తువులు కనిపించడంతో అధికారులు బ్యాగ్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల్లో బ్యాగేజీలో గుట్టుచప్పుడు కాకుండా దాచిపెట్టిన గాంజాను గుర్తించి వెంటనే స్వాధీనం చేసుకున్నారు.అనంతరం ప్రయాణికుడిని అదుపులోకి తీసుకున్న కస్టమ్స్ అధికారులు విచారణ చేపట్టారు. గాంజాయి ఎక్కడి నుంచి తీసుకువచ్చాడు, ఎవరికి సరఫరా చేయాలనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇటీవల అంతర్జాతీయ విమానాశ్రయాల్లో డ్రగ్స్ అక్రమ రవాణా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కస్టమ్స్ అధికారులు తనిఖీలను మరింత కట్టుదిట్టం చేసినట్లు తెలుస్తోంది









# తెలంగాణ రాజకీయాల్లో మహిళా సాధికారతకు మరో ముందడుగు

## కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ప్రారంభం

## ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు




**కూకట్ పల్లి, మే 20 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ట్రస్ట్ వ్యవస్థాపకులు కుమారస్వామి ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ఇటువంటి ఉచిత శిక్షణా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో మహిళలు కేవలం కుటుంబ బాధ్యతలకే పరిమితం కాకుండా నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న “సమర్థ్” వంటి పథకాల ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తూ ఉపాధి అవకాశాలను పెంచుతున్నదని తెలిపారు. ముఖ్యంగా కుట్టు మిషన్ శిక్షణ ద్వారా మహిళలు ఇంటి వద్ద నుంచే ఉపాధి పొందే అవకాశం కలుగుతుందని, కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవచ్చని అన్నారు. అనంతరం శిబిరంలో శిక్షణ పొందిన మహిళలు తయారు చేసిన వివిధ రకాల దుస్తులను పరిశీలించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు వారి ప్రతిభను, సృజనాత్మకతను ప్రత్యేకంగా అభినందించారు. శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేసి వారిలో మరింత ఆత్మవిశ్వాసం పెంపొందేలా ప్రోత్సహించారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబానికి అండగా నిలిచి సమాజంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. సమాజ సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ట్రస్ట్ సభ్యుల సేవలను కూడా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, మహిళలు, స్థానిక ప్రముఖులు, డివిజన్ బీజేపీ నాయకులు రఘురాం, వినోద్ గౌడ్, సూరిబాబు, ప్రేమ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఆవులను అక్రమ రవాణా చేసే వారిని శిక్షించాలి

## బిజెపి యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

**కూకట్ పల్లి, మే 20 (క్రైమ్ మిర్రర్) :** హిందువుల ఆరాధ్య దైవమైన గోవులను అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గో రక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా బిజెపి యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ను వారి నివాసం దగ్గర జగద్గిరిగుట్ట పోలీస్ లు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆవుల అక్రమ రవాణా చేసేవారిని శిక్షించాలి అన్నారు. శనివారం మే 16 రాత్రి గోవులతో వెళ్తున్న లారీని గో రక్షక్ దళ్ కార్యకర్తలు అడ్డుకున్నారని దీంతో ఎంఐఎం ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అక్కడకు చేరుకొని ఆ లారీని తీసుకెళ్లడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. హిందువైనా, ఎంఐఎం నాయకులైనా చట్టం ఒకే విధంగా ఉండాలని అన్నారు .గోవుల అక్రమ రవాణా చేస్తూ బహిరంగంగా తిరుగుతున్న వారిపై వెంటనే కేసులు పెట్టాలని అన్నారు. గోమాతను కాపాడాలని చెప్పే ప్రభుత్వం అక్రమ రవాణాను ఎందుకు ఆపడం లేదని హిందువుల తరుపున ప్రశ్నిస్తున్నాఅన్నారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. హిందువుల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత గల రాష్ట్ర ప్రభుత్వం ఒకే వర్గానికి కొమ్ముకాస్తూ వారి ఆగడాలను సమర్థించడం సరైనది కాదన్నారు.

# ఎంపిజె సభ్యులకు ఘన సన్మానం..



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రభుత్వ ఉద్యోగాల్లో విశిష్ట సేవలు అందిస్తూ ఎంపిజె సంస్థ అభివృద్ధికి కృషి చేసిన ఇరువురు సభ్యులకు స్థానిక ఎంపిజె కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిజె జిల్లా ప్రధాన కార్యదర్శిగా సేవలందించిన సయ్యద్ నాసర్ అహ్మద్ ఇటీవల ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెంట్ పదవి నుండి, ఎంపిజె జిల్లా ఉపాధ్యక్షులుగా కొనసాగిన ఎండి రజబ్ అలీ రిక్కా బజార్ పాఠశాల ఉపాధ్యాయునిగా ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిజె జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిమ్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలతో పాటు సామాజిక బాధ్యతను సమర్థంగా నిర్వర్తించిన నాసర్ అహ్మద్, రజబ్ అలీ లు సంస్థకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితంలోనూ, సంఘ సేవలోనూ వారు చూపిన నిబద్ధత యువతకు మార్గదర్శకమని కొనియాడారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలైన సయ్యద్ నాసర్ అహ్మద్, ఎండి రజబ్ అలీ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం ఇకపై పూర్తి సమయాన్ని ఎంపిజె సంస్థ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం కేటాయిస్తూ సేవలు అందిస్తామని తెలిపారు. సంస్థ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిజె ఉపాధ్యక్షులు ఎండి జహీర్, కోశాధికారి ఎండి హకీమ్, కార్యదర్శులు బి. సతీష్, సయ్యద్ రఫీక్, సభ్యులు షేక్ హుసేన్ మియా, ఎండి మహిముద్, ఎండి అహ్మద్, ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో మెడికల్ షాప్ నిర్వాహకుల సమ్మె




**చౌటుప్పల్ ,మే 20, క్రైమ్ మిర్రర్:** ఆల్ ఇండియా కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మెడికల్ షాపులు నిర్వాహకులు బుధవారం బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు అందరు కలిసి చౌటుప్పల్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు తిరందాస్ ధనుంజయ పాల్గొని మాట్లాడుతూ... ఆన్లైన్లో మందులు తీసుకోరాదని ఆన్లైన్ వ్యాపారం బందు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు అయ్యాడపు ప్రతాప్ రెడ్డి, కార్యదర్శి తిరందాస్ వెంకటేష్, ఉపాధ్యక్షుడు గర్దాస్ నరసింహ, దౌడల రమేష్, తూర్పునూరు వెంకటేష్, కార్యవర్గ సభ్యులు కటికం ప్రశాంత్,రచ్చ వెంకటరమణ,భాస్కర్ శ్రీకాంత్, వినోద్ కుమార్,రాజు, గణేష్, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# దుర్గానగర్ చౌరస్తాలో రోస్ట్ అండ్ ఫైర్స్-- ప్రైమ్ నెస్ట్ కేఫ్ ప్రారంభం

**గండిపేట(క్రైం మిర్రర్):** యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా నలుగురికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ముందుకు సాగాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. బుధవారం దుర్గానగర్‌లో యంజాల నాగేష్ నేత ఆధ్వర్యంలో రోస్ట్ అండ్ ఫైర్స్-- ప్రైమ్ నెస్ట్ కేఫ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని రిబ్బన్‌కట్ చేసి స్టోర్‌ను ప్రారంభించారు. ఇందులో బర్గర్స్, ఫిజ్జాస్, ఫ్రైడ్ చికెన్, స్నాక్స్, క్రీస్పీ ఫ్రైడ్ చికెన్, ఫ్రైస్, సాండ్‌విచ్‌స్, మోమోస్, వెఫల్స్, ఐస్‌క్రీమ్స్, మోక్‌టేల్స్, స్మూతీస్, చాక్లెట్స్ తదితర సదుపాయాలు



కల్పిస్తున్నారు. అనంతరం మాట్లాడుతూ వినియోగదారులకు మన్నికగా, నాణ్యమైన సౌకర్యాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. యంజ్యాల నాగేష్ మాట్లాడుతూ... సామాన్యులకు తక్కువ ధరలో పిజా బర్గ్ స్టోర్ ని అందించాలి అని ఉద్దేశ్యం తో ఈ స్టోర్ ని ప్రాంభించం ఇంటర్నేషనల్ బ్రాండ్స్ పోటీగా నాణ్యత కూడిన ఫుడ్ అందించాలి అనే ఉద్దేశ్యం బ్రాంచ్ ప్రాంభించం అన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్ ,మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ధనంజయ్, మసూన వెంకటేష్, సరికొండ వెంకటేష్, ప్రేమ్ గౌడ్, కాశి గారి యాదగిరి నేత, భాసశ్రీనివాస్ నేత, కళ్లెం లక్ష్మారెడ్డి, బిర్రు రాధాకృష్ణ, కైరం కొండ శ్రీను సన్నావుల రామకృష్ణారెడ్డి యాంజల శేఖర్ నేత, దొంత రాజు నేత, కోట పవన్ కుమార్ నేత, ఎల్లప్ప, అడికె జనార్ధన్, డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్, సంతోష్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, చిన్న, తదితరులు పాల్గొన్నారు......

# చరిత్ర తిరగరాయాలి కేసిఆర్‌ను సీఎం చేయాలి– మాజీ ఎంపీ నామ

## పార్టీ సభ్యత్వ నమోదులో ఉత్సాహంగా పని చేయాలి - మాజీ ఎంపీ నామ

## యావత్ తెలంగాణ ప్రజలు కేసీఆర్ రావాలి...కాంగ్రెస్ పోవాలి అంటున్నారు - మాజీ ఎంపీ నామ





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి బలం అని కార్యకర్తలు, నాయకులే బలగమని అని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం నాడు ఖమ్మంలోని తెలంగాణ భవన్ నందు ఎమ్మెల్సీ, పార్టీ ప్రధాన కార్యదర్శి తక్కెళ్లపల్లి రవీందర్ రావు అధ్యక్షతన ఖమ్మం, మధిర, వైరా, ఇల్లందు నియోజకవర్గాల సభ్యత్వ నమోదు మండల ఇంచార్జ్‌ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రలతో కలిసి మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి కేసిఆర్ చేసిన కృషిని కొనియాడారు. మరల చరిత్ర తిరగరాసి కేసిఆర్‌ను ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. లక్షలాది మంది కార్యకర్తల బలం ఒక్క బీఆర్ఎస్ పార్టీకే సొంతమన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టిన సమయంలో తాను తొలి ఓటు వేశానని, ఆ సందర్భానికి కేసిఆర్ సాక్షిగా ఉన్నారని గుర్తుచేశారు. గత రెండు దశాబ్దాలుగా ఉద్యమకారులు, కార్యకర్తలు, నాయకులు పార్టీకి అందించిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. జిల్లాలో 10కు 10 అసెంబ్లీ స్థానాలు గెలుచుకోవడం అవసరమని, అందుకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువతను చైతన్యవంతం చేయాలని, మండల ఇంచార్జ్‌లకు భవిష్యత్‌లో పార్టీ ప్రాధాన్యత కల్పిస్తుందని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎలాంటి కష్టాల్లో ఉన్నా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పదవులు లేకపోయినా సేవలందిస్తున్న వారికి పార్టీ తగిన గుర్తింపు, అవకాశాలు కలిపిస్తుందని పేర్కొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు లో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హరి ప్రియ, డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, పగడాల నాగరాజు, ఆర్జేసి కృష్ణ, దిండిగల రాజేందర్, ఖమర్, మంజుల, గిరిబాబు, మండల, పట్టణ ఇంచార్జిలు పాల్గొన్నారు.

# పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లలో పార్కులను పరిశీలించిన జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**గండిపేట : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలో ఉన్న పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడు తున్నామని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన అధికారులతో కలిసి రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలోని జనచైతన్య ఫేజ్-1, ఫేజ్-2, పరమారెడ్డి హిల్స్, సిరిమల్లె కాలనీ ప్రాంతాలలో ఉన్న పార్కులను పరిశీలించారు. ఇప్పటికే అభివృద్ధి పనులు కొనసాగుతున్న మూడు పార్కుల్లో చేపడుతున్న పనులను జోనల్ కమిషనర్ సమీక్షించారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు చిన్నారులు ఆడుకునేందుకు, పాదచారులు మార్నింగ్ వాక్ చేయడానికి అనువుగా పార్కులను తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. పార్కులు, కాలనీల పరిసరాలు పరిశుభ్రంగా మరియు పచ్చదనంతో ఉండడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా జీవించగలరని



ఆయన పేర్కొన్నారు. ఈ పరిశీలనలో ఇంచార్జి ఎస్ఈ నరేందర్ గౌడ్, అత్తాపూర్ మరియు రాజేంద్రనగర్ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు మల్లారెడ్డి, బి. సురేందర్ రెడ్డి, అర్బన్ బయోడైవర్సిటీ విభాగం డిప్యూటీ డైరెక్టర్ విష్ణువర్ధన్, మేనేజర్లు అశోక్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# సనత్‌నగర్ ఆవుల సంతకు వెళ్లకుండా బీజేపీ నేతల్ని అడ్డుకున్న పోలీసులు

**గండిపేట : ( క్రైమ్ మిర్రర్ ):** బక్రీద్ పండుగ సందర్భంగా సనత్‌నగర్‌లో నిర్వహి స్తున్న ఆవుల సంతను తొలగించాలని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ నేపథ్యంలో బీజేపీ పార్టీ పిలుపు మేరకు బుధవారం పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణులు సనత్‌నగర్‌లో నిర్వహించే ఆవుల జాతరకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. అయితే పరిస్థితులు ఉద్రిక్తంగా మారే అవకాశం ఉందని భావించిన పోలీసులు నగరంలోని పలు ప్రాంతాల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ ముందస్తుగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్‌కు చెందిన బీజేపీ నాయకులు వై. శ్రీధర్ (గోషామహల్, గోల్కొండ ప్రభారి), ఎం. కొమురయ్య (రంగారెడ్డి రూరల్ జిల్లా ఉపాధ్యక్షుడు), పి. మల్లేష్ యాదవ్ (జిల్లా కార్యదర్శి), జోగి (చేవెళ్ల ఎస్సీ మోర్చా ఇంచార్జి), గుంజ బాబురావు మాజీ అధ్యక్షుడు, రాజులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బక్రీద్ పండుగకు సనత్‌నగర్ ఎద్దుల సంత నుంచి భారీ స్థాయిలో పశువులను కబేళాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ కారణంగానే సనత్‌నగర్‌లోని పశువుల సంతను తొలగించాలని తమ రాష్ట్ర నాయకత్వం డిమాండ్ చేస్తోందని తెలిపారు.






# ఆర్ అండ్ బి అధికారుల ఘోర నిర్లక్ష్యం

## ప్రజల ప్రాణాలు అంటే ఏమాత్రం పట్టింపు లేదు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** లక్షల రూపాయలు ఖర్చు చేసి రోడ్డు నిర్మించారు కానీ ప్రజల భద్రతను మాత్రం పూర్తిగా గాలికొదిలేశారు. పత్తేపురం తీగల వాగు దగ్గర నిర్మించిన రోడ్డుకు డివైడర్, రక్షణ గోడలు ఏర్పాటు చేయకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనదారులు ప్రమాదానికి గురవుతూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు కార్లు, బైకులు రోడ్డుపక్క గుంతల్లో పడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. అయినప్పటికీ సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు మాత్రం స్పందించడం లేదు. ప్రమాదాలు జరిగిన తర్వాత కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'ప్రజల ప్రాణాలకు విలువ లేదా..? పెద్ద ప్రమాదం జరిగితేనే అధికారులకు కళ్లు తెరుస్తాయా..?' అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వెంటనే డివైడర్‌లు, హెచ్చరిక బోర్డులు, రక్షణ గోడలు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని మరియు వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే మరింత పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు."

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

## మైలార్ దేవ్‌పల్లి పోలీసులు కేసు నమోదు

**గండిపేట : ( క్రైమ్ మిర్రర్ ):** మైలార్ దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతె లియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తేదీ బుధవారం మధ్యాహ్నం 1:30 గంటలకు టోలిచౌకీ నిజాం కాలనీకి చెందిన మహ్మద్ అతిక్ పాషా (35), సివిల్ ఇంజనీర్, ఫిర్యాదు చేశారు. అతను పని చేస్తున్న అవలోన్ అన్మోల్ అపార్ట్‌మెంట్ నిర్మాణ భవనం



పక్కన ఉన్న కార్మికుల శిబిరం వద్ద మరుగుదొడ్ల వైపు నుంచి తీవ్ర దుర్వాసన రావడంతో కార్మికులతో కలిసి పరిశీలించగా, మరుగుదొడ్ల సమీపంలోని ఓపెన్ సెప్టిక్ ట్యాంక్‌లో ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం బోర్లపడి తేలియాడుతూ కనిపించినట్లు తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి ఎడమ చేతిపై "అమ్మా, దేవా", కుడి చేతిపై "ఆర్ఆర్ఆర్, ఎం. రాము" మరియు ఛాతిపై "దేవ" అనే పచ్చబొట్లు ఉన్నట్లు గుర్తించారు. మృతుడు నలుపు రంగు ప్యాంటు, నలుపు రంగు చొక్కా ధరించి ఉండగా, ఎత్తు సుమారు 5.6 అడుగులు, వయస్సు 35 నుంచి 40 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు తెలిపారు. ఫిర్యాదు మేరకు మైలార్ దేవ్‌పల్లి పోలీసులు కేసు నం.535/2026ను బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 194 కింద నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గుర్తుతెలియని ఈ మృతదేహానికి సంబంధించిన సమాచారం ఎవరికి తెలిసినా మైలార్ దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ సెల్ నం. 8712680419 లేదా దర్యాప్తు అధికారి డబ్ల్యూఎస్ఐ జయలక్ష్మి సెల్ నం. 8712554096 కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

# 99 రోజుల ప్రజా పాలనలో ఇండోర్ గేమ్స్ పోటీలు విజయవంతం

**గండిపేట : ( క్రైమ్ మిర్రర్ ):** 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న క్రీడా వారోత్సవాల్లో భాగంగా మహిళా మండల్, శంషాబాద్‌లో 118 డివిజన్, శంషాబాద్ జోన్, జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో సిబ్బంది మరియు విద్యార్థుల కోసం ఇండోర్ గేమ్స్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెస్, క్యారమ్ తదితర ఇండోర్ క్రీడా పోటీలు నిర్వహించగా, సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, మానసిక చాతుర్యం, క్రీడాస్ఫూర్తి, ఐక్యత వంటి విలువలు పెంపొందు తాయని నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేయడంతో పాటు, పాల్గొన్న వారందరినీ అధికారులు ప్రశంసించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినందుకు సంబంధిత అధికారులు, నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 21-5-2026


# ఆన్లైన్ మందులు విక్రయ వ్యవస్థను వెంటనే రద్దు చేయాలి





**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** మందులపై ఆన్లైన్ మందులు విక్రయ వ్యవస్థను రద్దు చేయాలని కోరుతూ కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం పిట్లం మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా మెడికల్ అసోసియేషన్ నాయకులు కుమ్మరి యాదగిరి మాట్లాడుతూ....మందులపై ఆన్లైన్ వ్యాపారాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, మందులపై ఆన్లైన్ విధానాన్ని పెట్టడం వల్ల ఆర్థికంగా మెడికల్ షాపుల నిర్వాహకులు నష్టపోతున్నారని, ఈ విధానాన్ని తక్షణమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఈ యొక్క ఆన్లైన్ మందులు విక్రయాన్ని రద్దుచేసి మెడికల్ షాపుల నిర్వాహకులను ఆదుకోవాలని కోరారు. లేదంటే ఈ యొక్క ఉద్యమం దేశవ్యాప్తంగా ఉధృత్తంగా చేయడానికి ఆల్ ఇండియా మెడికల్ యూనియన్ సభ్యులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పిట్లం మండల అధ్యక్షులు నానోజి శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఈ యొక్క బందుకు పలు సంఘాలు ఆర్.ఎం,పి.ఎం.పి వైద్యులు సహకరించి సంఘీభావం తెలిపినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. అనంతరం పిట్లం తహసిల్దార్ మహేందర్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్లం మండల మెడికల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పడిగల ఆనంద్ కుమార్, ఆయా మెడికల్ నిర్వాహకులు రామ గౌడ్,రమణ గౌడ్,కృష్ణ,విక్రమ్, బద్రి,వెంకటరెడ్డి, సాయిలు,దుర్గ ప్రసాద్,బలరాం రెడ్డి,శేఖర్ రెడ్డి,కలీం, రాజు,అంజి,ప్రభాకర్ రెడ్డి,కిరణ్,వంశీ,రఘుపతి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్ 'కిడ్నాప్' కలకలం సుఖాంతం: అంతా స్నేహితుల గొడవే!

### మలక్‌పేటలో సురక్షితంగా ఉన్న యువతి.. ఊపిరి పీల్చుకున్న పోలీసులు

### 'ఫోన్ పే' లావాదేవీ ఆధారంగా గుట్టు విప్పిన రాజేంద్రనగర్ కాప్స్

### అది కిడ్నాప్ కాదు.. స్నేహితుల మధ్య వివాదం: డీసీపీ శ్రీనివాస్




**గండిపేట్ :. ( క్రైమ్ మిర్రర్ ):** మంగళవారం అర్ధరాత్రి అత్తాపూర్‌లో తీవ్ర కలకలం రేపిన 'యువతి కిడ్నాప్' ఉదంతం ఎట్టకేలకు సుఖాంతమైంది. సదరు యువతి సురక్షితంగా ఉన్నట్లు పోలీసులు గుర్తించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు భావించినట్లుగా అది కిడ్నాప్ కాదని, స్నేహితుల మధ్య జరిగిన వివాదమేనని రాజేంద్రనగర్ జోన్ డీసీపీ శ్రీనివాస్ అధికారికంగా స్పష్టం చేశారు. ఘటన జరిగిన అనంతరం రంగంలోకి దిగిన అత్తాపూర్ పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా దర్యాప్తును ముమ్మరం చేశారు. యువతి కారు ఎక్కడానికి కాసేపు ముందు అత్తాపూర్ పరిధిలోని 'రత్నదీప్' సూపర్ మార్కెట్‌లో కొన్ని వస్తువులు కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడ ఆమె 'ఫోన్ పే' ద్వారా డిజిటల్ పేమెంట్ చేయడంతో, ఆ మొబైల్ నెంబర్ ఆధారంగా బాధితురాలు మలక్‌పేటకు చెందిన యువతిగా పోలీసులు నిర్ధారించుకున్నారు.?వెంటనే ఆ ఫోన్ నెంబర్ సిగ్నల్స్ ఆధారంగా మలక్‌పేటలోని ఆమె నివాసానికి వెళ్లిన పోలీసులకు, యువతి అక్కడ సురక్షితంగా ఉన్నట్లు కనిపించడంతో కేసు ఒక్కసారిగా మలుపు తిరిగింది. యువతిని సురక్షితంగా స్వాధీనం చేసుకున్న పోలీసులు, ఆమెను రాజేంద్రనగర్ జోన్ డీసీపీ కార్యాలయానికి తరలించారు. డీసీపీ శ్రీనివాస్ సమక్షంలో మహిళా పోలీసులు యువతి నుంచి అధికారిక స్టేట్‌మెంట్ రికార్డు చేశారు.?ఈ సందర్భంగా డీసీపీ శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ.. "యువతిని ఎవరూ కిడ్నాప్ చేయలేదు. థార్ కారులో వచ్చిన వారు ఆమెకు ముందే తెలిసిన స్నేహితులే. వారి మధ్య జరిగిన చిన్నపాటి గొడవ కారణంగానే కారులో బలవంతంగా తీసుకెళ్లినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. యువతి ప్రస్తుతం సురక్షితంగా ఉంది. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరుగుతోందని, మరిన్ని వివరాలను అతి త్వరలోనే వెల్లడిస్తామని" ఆయన మీడియాకు తెలిపారు.?అర్ధరాత్రి హైడ్రామాకు తెరపడటంతో అటు పోలీసులు, ఇటు స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

# నకిలీ విత్తనాలు రైతులకు అమ్మడానికి ప్రయత్నిస్తే, కఠిన చర్యలు తీసుకుంటాం

### మండల వ్యవసాయ శాఖ అధికారి నారెడ్డి సీతారాం రెడ్డి, ఎస్సై కూచిపూడి జగదీష్

### పురుగుమందుల రేషన్ డీలర్లకు హెచ్చరికలు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తిరుమలాయపాలెం మండల రైతు వేదికలో బుధవారం మండల స్థాయి సీడ్ టాస్క్ ఫోర్స్ బృందం అయినా మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామ రెడ్డి మరియు మండల సబ్ ఇన్స్పెక్టర్ కూచిపూడి జగదీష్ మండల డీలర్స్ మరియు రైతులతో సమావేశం నిర్వహించినారు ఇట్టి సమావేశంలో ఎవరైనా నకిలీ విత్తనాలు రైతులకు అమ్మడానికి ప్రయత్నిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు డీలర్లు నకిలీ విత్తనాలుఅమ్మకుండా ఉండడంతో పాటు ఎవరైనా తమ పరిధిలోని గ్రామాలలో రాత్రిపూట గ్రామాల్లో తిరుగుతూ రైతులకు మాయమాటలు చెబుతూ అడ్వాన్స్ డబ్బులు వసూలు చేస్తూ గుడ్డ సంచుల్లో విత్తనాలు సరఫరా చేసే వారి యొక్క వివరాలు పోలీస్ శాఖ వారికి మరియు వ్యవసాయ శాఖ అధికారులకు తక్షణమే తెలియజేయవలసిందిగా కోరునారు అదేవిధంగా రైతులను కూడా ఎవరైనా గ్రామాల్లో తిరుగుతున్నట్లు అయితే వెంటనే తెలియజేయాలనరు ఎస్సైకూచిపూడి జగదీష్ మాట్లాడుతూ గడ్డి మందుల కొరకు ఎవరైనా వచ్చినప్పుడు వారికి వెంటనే విక్రయించకుండా వారి భూమి పత్రాలు వారు రైతా కాదా అనే విషయాన్ని ధృవీకరించుకొని వ్యవసాయ అధికారుల ద్వారా తెలుసుకున్న పిమ్మట పర్మిషన్ ఉన్న గడ్డి మందులను మాత్రమే అమ్మాలని కోరినారు. ఎరువులకు కూడా టాస్క్ ఫోర్స్ ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు చెప్పినారు రైతులు లైసెన్సు ఉన్న డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి బిల్లు తప్పనిసరిగా తీసుకొని పంట కాలం పూర్తి అయ్యేంతవరకు భద్రపరుచుకోవాలన్నారు రైతులు నకిలీ విత్తనాలను వేరే వారి నుండి కొనుగోలు చేసిన నేరంగానే పరిగణిస్తామన్నారు ఇట్టి కార్యక్రమంలో మండల ఫెర్టిలైజర్ డీలర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ప్రతాపని వీరేశం మాజీ ప్రెసిడెంట్ పానుగంటి హనుమాన్ రెడ్డి పురుగు మందుల రేషన్ డీలర్లు రైతులు జిపిఓలో ఏఈవోలు గ్రామ రైతులు కార్యకర్తలు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



# నర్కూడ రోడ్డు విస్తరణ పనుల ఆలస్యంపై బీఆర్ఎస్ ధర్నా

**గండిపేట్ :. ( క్రైమ్ మిర్రర్ ):** నర్కూడ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శంషాబాద్ -- నర్కూడ రోడ్డు విస్తరణ పనుల ఆలస్యంపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించి దాదాపు రెండేళ్లు గడిచినా ఇప్పటికీ పూర్తికాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, రోడ్డు పనులను తక్షణమే పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పనుల నిర్లక్ష్యంతో గ్రామ ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్, శంషాబాద్ మండల మాజీ జడ్పీటీసీ బూర్కుంట సతీష్, శంషాబాద్ మండల మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాచర్ల మోహన్ రావు, మండల బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, మండల పార్టీ జనరల్ సెక్రటరీ గౌస్ భాయ్, జూకల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రసాద్ గౌడ్, నర్కూడ బీఆర్ఎస్ అధ్యక్షుడు మహేష్ యాదవ్, మల్కారం అధ్యక్షుడు శ్రీకాంత్, శ్రీశైలం, సుల్తాన్‌పల్లి బీఆర్ఎస్ నాయకుడు కుమార్ గౌడ్, చౌదర్‌గూడా బీఆర్ఎస్ అధ్యక్షుడు కొమ్ము గోపాల్, నర్కూడ బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ లింగం శ్రీశైలం, మంకాల వినోద్, కూరగాయల కృష్ణ తదితరులు పాల్గొని నిరసన తెలిపారు

# ప్రజలంతా కలిసి మెలిసి ఉండాలి

### పోలీస్ ప్రజా భరోసా లో ఎస్సై నాగరాజు




**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** ప్రజల రక్షణ కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది, సమాచారం అందుకున్న వెంటనే బాధితుల ఇండ్లకు వెళ్లి సేవలు అందిస్తున్నాం అని ఎస్సై నాగరాజు తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఎడవల్లి గ్రామంలో బుధవారం రాత్రి నూతనకల్ పోలీసులు పోలీసు ప్రజా భరోసా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నాగరాజు మాట్లాడుతూ చట్టాల గురించి వివరించడం, చట్ట పరిధిలో పౌరులు నడుచుకునేలా చేయడం, ప్రజలకు అతి చేరువగా ఉండడం, ప్రజలకు భరోసా కల్పించడం లక్ష్యంగా పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాలలో ప్రజలంతా కలిసి మెలిసి ఉండాలని తగాదాలు గొడవలు పెట్టుకోవద్దని భౌతిక దాడులకు పాల్పడకూడదని తెలిపారు. ఆర్థికపరమైన విభేదాలు తగాదాలు ఉంటే చట్టపరిధిలో సామరస్యంగా పరిష్కరించుకోవాలని పెద్దమనుషుల సమక్షంలో ఇరు వర్గాలు పరిష్కారం చేసుకోవాలని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలని ఉన్నత చదువులు చదువుకోవాలని సూచించారు. గ్రామాలలోకి ఎవరైనా అపరిచిత వ్యక్తులు అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు. అక్రమ రవాణా నిర్మూలన లక్ష్యంగా పోలీసు ప్రతిష్ట నిగా ఉంచిందని అన్నారు. గ్రామాలలోకి ఎవరైనా విత్తనాలు అమ్ముతామని వస్తే విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దని విడి విత్తనాలు నకిలీ విత్తనాలు అయ్యే అవకాశం ఉంటుంది అన్నారు.



# 1981-82 బ్యాచ్ మిత్రుల ఆత్మీయ సమ్మేళనం

**రామకృష్ణాపూర్, మే 20 (క్రైమ్ మిర్రర్) :** స్థానిక జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల 1981-82 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు నాలుగు దశాబ్దాల అనంతరం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పాత మిత్రులు మళ్లీ ఒకేచోట చేరి పాఠశాల రోజుల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల ఆప్యాయత, తరగతి గదుల్లో జరిగిన మధుర సంఘటనలను గుర్తుచేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన సీహెచ్ రాజిరెడ్డి, నాగమల్లేశ్వరరావు, ఎం.రామ్మూర్తి, డి.వెంకటేశ్వర్లను ప్రత్యేకంగా సన్మానించారు.

# బీర్ కొంటే కండోమ్ ప్యాకెట్ ఉచితం

**సిద్దిపేట:** బీర్ బాటిల్లో కండోమ్ ప్యాకెట్ కనిపించడం కలకలం రేపింది. సిద్దిపేట జిల్లా అక్బర్పేట్ భూంపల్లిలోని ఓ వైన్స్ షాపులో కొనుగోలు చేసిన బీరులో కండోమ్ ప్యాకెట్ దర్శనం ఇచ్చింది. దాంతో బీర్ కొన్న వినియోగదారుడు షాక్ కు గురయ్యాడు. దుకాణం దారుడికి చూపించాడు. విక్రేత కూడా చేతులెత్తేసాడు. ఇదేంటని నిలదీయగా వైన్స్ షాప్ నిర్వాహకులు స్పందించలేదని షాప్ ముందు ఆందోళనకు వినియోగదారులు దిగారు. ఎక్సైజ్ అధికారులు ఘటనా స్థలం వద్దకు చేరుకుని, విచారణ చేసి చర్యలు తీసుకుంటామని మాటిచ్చారు. గుడ్డిలో మెల్ల... వాడని, సరికొత్ కండోమ్ కనిపించింది.

### వీధి కుక్కల దాడులకు జంతు ప్రేమికులు బాధ్యత వహిస్తారా ?

న్యూఢిల్లీ: వీధి కుక్కల దాడులకు జంత ప్రేమికులు బాధ్యత వహిస్తారా అని సుప్రీం కోర్టు నిలదీసింది. వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ విచారిస్తూ, జంతు ప్రేమికులను నిలదీసింది. ప్రజలు వీధి కుక్కల భయం లేకుండా స్వేచ్ఛగా రోడ్డు మీద తిరగాలని గత ఏడాది నవంబర్ 7వ తేదీన వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే.

# రాఘవపురం జోరుగా మట్టి తొలకలు

### చెరువును తవ్వి నల్లమట్టి తరలింపు

### కన్నెత్తి చూడని రెవెన్యూ ఇరిగేషన్ శాఖ అధికారులు

కోరుకొండ: మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా రాఘవపురం చెరువు నల్ల మట్టి తరలిస్తున్నారు . జెసిపిలతో చెరువుని తవ్వి అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. గత రెండు నెలలుగా అక్రమ మట్టి తరలింపులు జరుగుతున్నాయి. ఇంత అక్రమ మట్టి తరలించిపోతున్న ఇరిగేషన్ శాఖ రెవిన్యూ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం కోస మెరుపు. తూతూ మంత్రంగా పరిమిషన్ లు తీసుకొని అక్రమంగా ఇటుక బట్టీలకు మట్టి అమ్ముకుంటున్నారు. అక్రమంగా లక్షలు మట్టి అమ్ముకుంటున్న స్థానిక ప్రజాప్రతినిధులు గాని ప్రభుత్వ అధికారులు కానీ స్పందించకపోవడం గమనహారం. అక్రమ మట్టి తరలింపులు ఎనకాల బడా బాబులు హస్తం ఉన్నట్లు కూడా ప్రసారం జోరుగా సాగుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మట్టి మాఫియా రెచ్చిపోతుందని గుసగుసలు జోరుగా వినిపిస్తున్నాయి. చెరువును చూస్తే అక్రమార్కులు కన్నేసి రైతుల పేరు మీద తూత్ మంత్రంగా పర్మిషన్ తెచ్చుకొని అక్రమంగా మట్టి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు.

# దక్షిణ తెలంగాణపై గురి!

(మొదటి పేజీ తరువాయి)

తద్వారా కొంత ఓటు బ్యాంకు ను చేజిక్కించుకునే ప్రయత్నంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఉత్తరాది రాష్ట్రాల ఫార్ములాను దక్షిణ తెలంగాణలో అనుసరిస్తోంది భారతీయ జనతా పార్టీ. కాంగ్రెస్ ఓటు బ్యాంకును గండి కొట్టడమే కాకుండా.. భారత రాష్ట్ర సమితిని ఎదగనివ్వకుండా చేయడమే లక్ష్యంగా పనిచేస్తోంది.

**సెంటిమెంట్ అస్త్రాలతో..**

దక్షిణ తెలంగాణలో బలంగా పుంజుకునేందుకు గులాబీ పార్టీ పోరాట బాట పట్టింది. మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ తో పాటు ప్రాంతీయ ఆకాంక్షలను బయటపెడుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో లోపాలు వంటి వాటితో ప్రజల్లోకి వెళ్లాలని చూస్తోంది. స్థానిక నిరుద్యోగులు, రైతాంగ సమస్యలపై ఉద్యమిస్తూ.. తెలంగాణ హక్కుల రక్షక పార్టీగా బిఆర్ఎస్ ను చూపే ప్రయత్నం చేస్తోంది. అయితే దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ఎదుర్కునేందుకు, ఆ పార్టీ హవాను పట్టుకునేందుకు అవసరం అనుకుంటే అనధికారిక పొత్తు దిశగా.. అడుగులు వేయాలని కూడా బీఆర్ఎస్, బిజెపి ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు కూడా వస్తున్నాయి. చూడాలి మరి ఆ పార్టీలు ఎలాంటి అడుగులు వేయబోతున్నాయో..

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దుర్వినియోగం

### ఆందోళన వ్యక్తం చేసిన డిప్యూటి స్పీకర్

భీమవరం: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దుర్వినియోగంపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై కొంతమంది ఇప్పటికే ఆరు తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. బుధవారం పశ్చిమగోదావరి జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'దొంగ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం మానేయాలి' అంటూ వ్యాఖ్యానించారు. పాస్టర్ అభినయ్ దర్శన్‌పై కూడా రఘురామ తీవ్ర విమర్శలు చేశారు. 'పాస్టర్ అభినయ్ దర్శన్ మంచి నటుడు. దర్శకత్వం కూడా ఆయనే చేయాలని అనుకున్నాడు. అన్ని వేషాలు ఒకేసారి వేయాలని ప్రయత్నించాడు' అంటూ ఎద్దేవా చేశారు. తాను రెచ్చగొట్టడం వల్లే దాడులు జరుగుతున్నాయని ప్రచారం చేశారని, అలాంటి ఆరోపణలు తనపై రాకుండా పోలీసులు వెంటనే చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. మత ప్రచారం పేరుతో అనేక నాటకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాజోలులో సరెళ్ల విజయ్ ప్రసాద్ దళిత క్రైస్తవ శాంతి ర్యాలీ నిర్వహించారని ప్రస్తావించారు. క్రైస్తవ మతంలోకి మారిన వారికి రిజర్వేషన్లు వర్తించవని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టం చేసిందని తెలిపారు. 'ఘర్ వాపసీ ద్వారా తిరిగి హిందూ మతంలోకి రావడానికి అవకాశం ఉంది' అని రఘురామ వ్యాఖ్యానించారు. ఈ అంశంపై సుప్రీంకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేసినట్లు వెల్లడించారు. గుడి నిర్మాణం పూర్తి చేసే విషయంలో ఎలాంటి ఆలస్యం ఉండదని, చెత్త రాజకీయాలు చేయడం తన స్వభావం కాదని స్పష్టం చేశారు. ఇవాళ కాకపోతే రేపు పాస్టర్ ఆనంద్ సర్టిఫికెట్ రద్దు అవుతుందని అన్నారు. సుప్రీంకోర్టులో తామే గెలుస్తామని.. నిజాలు బయటకు రావడం ఖాయమని రఘురామకృష్ణరాజు ధీమా వ్యక్తం చేశారు.

# కువైట్‌లో చంద్రగిరి మహిళ ఇక్కట్లు

### మహిళను వెనక్కి రప్పించాని సిఎం ఆదేశం

అమరావతి: కువైట్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్ మహిళకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. బాధితురాలిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. చంద్రగిరి మండలం తొండవాడ గ్రామానికి చెందిన భాగ్యవతి ఉపాధి కోసం ఫిబ్రవరిలో కువైట్‌కు వెళ్లగా, అక్కడ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఓ వీడియో విడుదల చేసింది. గృహ సహాయకురాలిగా పనిచేస్తున్న తనకు సంబంధిత ఏజెంట్లు సరైన ఉద్యోగ వీసా కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేసింది. తాను శారీరక, మానసిక వేధింపులకు గురవుతున్నట్లు వీడియో ద్వారా తెలిపింది. స్వదేశానికి పంపాలంటే డబ్బులు చెల్లించాలని ఏజెంట్లు ఒత్తిడి చేస్తున్నారని పేర్కొంది. ఈ ఘటనపై వచ్చిన మీడియా కథనాలకు ముఖ్యమంత్రి కార్యాలయం వెంటనే స్పందించింది. బాధితురాలిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సీఎం సూచనలతో వెంటనే స్పందించిన ఏపీ ఎన్ఆర్టీ అధికారులు కువైట్‌లోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు ప్రారంభించారు. భాగ్యవతి భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఆమెను త్వరితగతిన స్వదేశానికి రప్పించే చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అలాగే ఈ ఘటనలో సంబంధిత ఏజెంట్ల పాత్రపై విచారణ జరపాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే న్యాయపరమైన చర్యలు కూడా తీసుకోవాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఇక తిరుపతి జిల్లా యంత్రాంగం బాధితురాలి కుటుంబ సభ్యులతో నిరంతరం సంప్రదింపుల్లో ఉంది. చంద్రగిరి పోలీసులు కూడా కుటుంబానికి భరోసా కల్పిస్తూ, భాగ్యవతి సురక్షితంగా తిరిగి వచ్చే వరకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# బైక్‌ను ఢీకొన్న లారీ: ఇద్దరు మృతి

యాదాద్రి భువనగిరి: యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భువనగిరి బైపాస్ వద్ద హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై అతివేగంగా వచ్చిన ఓ లారీ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతులను చందుపట్ల గ్రామానికి చెందిన జమ్మల లక్ష్మీకాంత్, సంగారెడ్డికి చెందిన వనపర్తి ప్రమోద్‌గా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నేటినుంచి సరస్వతీ అంత్యపుష్కరాలు



కాళేశ్వరం వద్ద జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసిందని తెలిపారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు తరలి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. భక్తుల రాకపోకలకు ఆటంకం లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చేయాలని చెప్పారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున భక్తులు ఆరోగ్యం కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పుష్కరాలు ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా జరగాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ పుష్కర శుభాకాంక్షలు తెలిపారు. మే 21వ తేదీ ఉదయం 5:43 గంటలకు తొలి పుష్కర స్నానంతో సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభంకానున్నాయి. తొలి పుష్కర స్నానం కంచి స్వామి విజయేంద్ర సరస్వతీ చేయనుండగా, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభం కానుంది. 12 రోజుల పాటు కొనసాగే ఈ పుష్కరాలకు సుమారు 30 నుంచి 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ. 30.63 కోట్లతో భారీ ఏర్పాట్లు చేపట్టింది. పుష్కర ప్రాంతంలో భద్రత కోసం 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. 100 మంది గజ ఈతగాళ్లను నియమించడంతో పాటు ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు, సేఫ్టీ బోట్లను మోహరించారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రత్యేక హారతి, తెప్పోత్సవాలకు కూడా భారీ ఏర్పాట్లు చేశారు. అదనంగా రూ. 1.20 కోట్లతో ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు చేయగా, నాగేంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేశారు. మీడియా సెంటర్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గత సంవత్సరం జరిగిన సరస్వతీ ఆది పుష్కరాల సందర్భంగా జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ అంత్య పుష్కరాలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలను చేపట్టింది. ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పుష్కర ఘాట్ వద్ద కాయర్ మ్యాట్లు, చలువ పందిళ్లు, ఓ. ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ పరిసరాల్లోని 23 ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్, బీ.టి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పుష్కరాల పనుల కోసం ప్రభుత్వం రూ. 30.63 కోట్ల నిధులను కేటాయించింది. కంచి స్వామి విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లచే తొలి పుష్కర స్నానం చేస్తారు. పుష్కరాల తొలిరోజైన 21 వ తేదీ తెల్లవారు జామున 5.43 గంటలకు కంచి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లు పుష్కర స్నానం చేసి అంత్య పుష్కరాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. 21 వ తేదీ నుండి జూన్ 1 వతేదీ వరకు ప్రతీ రోజూ ఒక ప్రముఖ పీఠం స్వామిజీ ఈ పుష్కారాల్లో పాల్గొని పుణ్య స్నానం చేస్తారు. ప్రతీరోజూ ఉదయం హోమాల నిర్వహణ, సాయంత్రం పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం 90 షటిల్ బస్సులను ఏర్పాటు చేశారు. రెస్క్యూ బృందాలతోపాటు ప్రత్యేక శిక్షణ పొందిన 100 మంది గజ ఈతగాళ్లను సరస్వతీ ఘాట్, నదీ ప్రాంతంలో నియమించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ. 1.20కోట్లలతో ప్రత్యేకంగా మ్యూజియాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడి నాగేంద్ర స్వామి ఆలయాన్ని 30 లక్షలతో పునర్నిర్మాణం చేశారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ నిర్వహించే హారతి, హోమాలు, తెప్పోత్సవం లకు పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేపట్టారు. పుష్కరాలకు హాజరయ్యే వారి సౌకర్యార్థం పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పించారు. దాదాపు 500 టాయిలెట్లు ప్రత్యేకగా ఏర్పాటు చేయడంతోపాటు తాగునీటి కోసం రెండు ఓ.హెచ్.ఆర్.సి లను నిర్మించారు. వాహనాల కోసం ఏర్పాటు చేసిన 23 పార్కింగ్ కేంద్రాలలోనూ తాగునీటి సౌకర్యంతో పాటు టాయిలెట్లను కూడా ఏర్పాటు చేశారు. కాళేశ్వరం పుష్కర ఘాట్ లోని 23 జోన్లలో ప్రత్యేక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ఇందుకుగాను 300 మంది వైద్యాధికారులు, పారా మెడికల సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. అన్ని ప్రధాన ప్రాంతాల్లో అంబులెన్సులు నియమించారు. మహాదేవ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రెఫరల్ ఆసుపత్రిగా ఏర్పాటు చేశారు. ఈసారి సరస్వతీ అంత్య పుష్కారాలకు లక్షా 70 వేల వాహనాలు వస్తాయని అంచనా వేసి వీటికి గాను 245 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. పార్కింగ్ ఏరియాలతో పాటు ఘాట్స్, టెంపుల్ తదితర ప్రాంతాలలో 200 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వెళ్లే మార్గంలో ప్రత్యేకంగా ఎల్.ఈ.డీ లైట్లను ఏర్పాటు చేశారు. ఈ 12 రోజులపాటు పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకుగాను 300 మంది పారిశుధ్య సిబ్బందిని నియమించారు. పుష్కార ఘాట్లలో నిరంతరం విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టారు.

# ఏపీలో రాజ్యసభ ఎన్నికల సందడి!

(మొదటి పేజీ తరువాయి)




వీరితో పాటు టిడిపి రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ సైతం పదవీ విరమణ చేయనున్నారు. ఈ నలుగురు స్థానంలో కొత్త వారి ఎన్నికల కోసం ఎన్నికల సంఘం రేపు నోటిఫికేషన్ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది.

**టిడిపి, జనసేనలో పోటా పోటీ**

ప్రస్తుతం ఏపీలో కూటమి ప్రభుత్వం నడుస్తోంది. మూడు పార్టీల ఉమ్మడి ప్రభుత్వం కొనసాగుతోంది. అందుకే మూడు పార్టీలు రాజ్యసభ పదవులను సర్దుకొనున్నాయి. తెలుగుదేశం పార్టీకి రెండు, బిజెపి, జనసేనకు చెరో రాజ్యసభ పదవి ఇచ్చేందుకు అంగీకారం కుదిరింది. టిడిపి నుంచి సనా సతీష్ కు మరోసారి రెన్యువల్ చేసే అవకాశం ఉంది. ఇక మిగిలిన పదవి కోసం పార్టీలో విపరీతమైన పోటీ వినిపిస్తోంది. ప్రధానంగా భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ, మాజీ ఎంపీ గల్లా జయదేవ్ పేర్లు వినిపిస్తున్నాయి. అయితే అనూహ్యంగా ఈసారి మైనారిటీలకు అవకాశం ఇవ్వాలని టిడిపి నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. అదే జరిగితే ఎం ఏ షరీఫ్ కు అవకాశం ఇస్తారని తెలుస్తోంది. మరోవైపు ఎస్సీలకు అవకాశం ఇవ్వాలనుకుంటే తన పేరు పరిశీలించాలని వర్ల రామయ్య కోరారు. బీసీలకు చాన్స్ ఇవ్వాలనుకుంటే మాత్రం యనమల రామకృష్ణుడుకు ఖరారయ్యే అవకాశం ఉంది. జనసేన కు సంబంధించి ప్రముఖ పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్ పేరు ఖరారు అయినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు బందారు నరసింహారావు పేరు కూడా తెరపైకి వచ్చింది. మరోవైపు టాలీవుడ్ లో వరుసగా చిత్రాలు నిర్మిస్తున్న ఓ నిర్మాత పేరు కూడా వినిపిస్తోంది.

**అన్నామలై పేరు ఖరారు..**

భారతీయ జనతా పార్టీలో సైతం చాలామంది పేర్లు తెరపైకి వచ్చాయి. ప్రధానంగా మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మొన్న రాజంపేట ఎంపీ స్థానానికి పోటీ చేసిన సమయంలోనే ఆయనకు హామీ దక్కినట్లు టాక్ నడుస్తోంది. అయితే తమిళనాడు నేత అన్నామలై పేరు దాదాపు ఖరారు చేసినట్లు పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. కేంద్ర పెద్దల నుంచి అన్నమలై పేరుతో ప్రతిపాదనలు కూటమినేతలకు చేరినట్లు సమాచారం. అయితే రేపు నోటిఫికేషన్ విడుదలైన తర్వాత.. ఏపీ నుంచి భర్తీ చేసే నాలుగు రాజ్యసభ పదవులకు సంబంధించిన పేర్లు వెల్లడించే అవకాశం ఉంది.

# మెడికల్ షాపుల బంద్ విజయవంతం




హైదరాబాద్: ఆన్‌లైన్ మందుల అమ్మకాల కోసం ప్రవేశపెట్టిన జీవో నంబర్ 817 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా మెడికల్ దుకాణం బంద్ విజయవంతమైంది. ఈ మేరకు మెడికల్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మెడికల్ షాపులు బంద్ పాటిస్తూ కొద్దిసేపు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలు చేయడం అధికంగా డిస్కౌంట్ ఇవ్వడం ద్వారా నాసిరకమైన మందులు మార్కెట్లో చలామణి అవుతున్నాయని, దీని ద్వారా చిన్న మెడికల్ షాపుల పై తీవ్ర ప్రభావం చూపడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోకపోవడంతో దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ పాటిస్తున్నామన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి 817 జీవోను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# ఆదిలాబాద్ జిల్లాలో జొన్న రైతుల ఆందోళన

### సకాలంలో కొనుగోళ్ల లేక రోజుకో చోట ధర్నాలు

ఆదిలాబాద్: గతకొన్నిరోజులులగా జొన్న రైతులు ఆందోళన చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. తాజాగా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో జొన్న పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జొన్న కొనుగోలు చేసి వారం గడిచినా కూడా లోడింగ్ చేయకపోవడంతో వర్షానికి మొక్కజొన్న సంచులు తడిసిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. జొన్న పంట ఎకరానికి 20 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. తడిసిన ధాన్యాన్ని కూడా ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఇదిలావుంటే ఆదిలాబాద్ జిల్లాలో జొన్న రైతులను వరుస కష్టాలు వెంటాడుతూనే ఉ న్నాయి. యాసంగిలో పండిన జొన్నల కొ నుగోళ్లను ప్రభుత్వం ఆలస్యంగా చేపట్టింది. దీంతో పక్షం రోజులుగా అమ్ముకునేందుకు అవకాశం లేకుండా పోయింది. పొ లాల్లోనే జొన్నలను నిల్వచేసి రాత్రి, పగ లు కాపల ఉంటున్నారు. అదిలాబాద్ మార్కెట్ యార్డులో కొనుగోళ్లను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించిన ఐదు రోజులవరకు కొనుగోళ్లు చేపట్టలేదు. దీంతో వర్షానికి పంట తడిసింది. ఆదిలాబాద్ జిల్లాలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు న మోదవుతుండగా ఎండలు మండిపోతున్నాయి. షెడ్యూల్ ప్రకారం పంటను సేకరిస్తామని ప్రకటించిన అధికారులు కొనుగోళ్లను తరచూ వాయిదా వేస్తున్నారు. వా యిదా అనంతరం ఈ నెల 14న కొనుగోళ్లను ప్రారంభించిన పీఏసీఎస్ సిబ్బంది ఐదు రోజులపాటు కొనుగోలు చేసి తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. మార్కెట్ యార్డులో పంట నిల్వలు పేరుకపోవడంతో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తిరిగి కొనుగోళ్లను ఎప్పుడు ప్రారంభిస్తామని విషయం చెప్పకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో రైతుల వద్ద సేకరించిన జొన్న పంటను గోదాముల్లోకి తరలించడంలో జాప్యం జరుగుతున్నది. జొన్నల కొనుగోళ్లపై కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి అమ్మకాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డుల్లో వేల క్వింటాళ్ల జొన్నలను కాంటా వేసి సంచుల్లో నింపిన లారీలు, హమాలీల కొరత కారణంగా గోదాముల్లోకి తరలించడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. రైతుల పంటను కాంటా చేసిన పీఏసీఎస్ సిబ్బంది వారికి కొనుగోళ్ల పత్రాలు ఇవ్వడం లేదు. సంచుల్లో నింపిన జొన్నలు లారీల్లో లోడ్ చేసిన తర్వాత వివరాల పత్రాలు ఇస్తామని అప్పటి వరకు ఉండాలని సూచిస్తున్నారు. దీంతో రైతులు వారం రోజులుగా మార్కెట్ యార్డులోని సంచుల వద్ద రాత్రి, పగలు కాపలా ఉంటున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.